
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు
3rd ANNIVERSARY CELEBRATIONS

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యస్.మహేశ్వరరెడ్డి | బుధవారం 20 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 293/ పేజీలు : 8 / వెల : రూ.5/-

త్వరలో.. భారత్‌లో పర్యటించనున్న పుతిన్

## వరంగల్ దశ-దిశ మార్చేందుకు...

# వస్తున్నా..!!

- తెలంగాణ చైతన్యపు రాజధాని.. కాళోజీ నుంచి పీవీ వరకు..
- మహనీయులను తీర్చిదిద్దిన నేల.. స్వరాష్ట్ర సిద్ధాంతకర్త..
- జయశంకర్ సార్‌కు జన్మనిచ్చిన గడ్డ..
- హక్కుల కోసం వీరపోరాటం చేసిన సమ్మక్క - సారలమ్మలు నడయాడిన ప్రాంతం..
- దోపిడీకి వ్యతిరేకంగా.. పిడికిలి బిగించిన చాకలి ఐలమ్మ యుద్ధ క్షేత్రం వరంగల్..
- వీరందరి స్ఫూర్తితో.. మనందరి భవిత కోసం వరంగల్ దశ-దిశ మార్చేందుకు నేడు వస్తున్నాను
- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్:** తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటనకు వెళ్లారు. ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల్లో పాల్గొనేందుకు బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి ఆయన బయల్దేరి వెళ్లారు. ఈ నేపథ్యంలో 'ఎక్స్'లో ఆయన ఓ పోస్ట్ పెట్టారు. "తెలంగాణ చైతన్యపు రాజధాని.. కాళోజీ నుంచి పీవీ వరకు.. మహనీయులను తీర్చిదిద్దిన నేల.. స్వరాష్ట్ర సిద్ధాంతకర్త.. జయశంకర్ సార్‌కు జన్మనిచ్చిన గడ్డ.. హక్కుల కోసం వీరపోరాటం చేసిన సమ్మక్క – సారలమ్మలు నడయాడిన ప్రాంతం.. దోపిడీకి వ్యతిరేకంగా.. పిడికిలి బిగించిన చాకలి ఐలమ్మ యుద్ధ క్షేత్రం వరంగల్. వీరందరి స్ఫూర్తితో.. మనందరి భవిత కోసం వరంగల్ దశ-దిశ మార్చేందుకు నేడు వస్తున్నాను" అని రేవంత్ పేర్కొన్నారు.

## గురుదక్షిణ కోసం శారదా పీఠానికి

# భూములు

### మండలిలో జగన్‌పై మంత్రుల ధ్వజం

- కేటాయింపుల్లో అన్ని నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపనలు
- గురుదక్షిణ పదం వాడటంపై ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం
- కేటాయింపుల్లో ఉల్లంఘనలు ఉంటే చర్యలు తీసుకోవచ్చు..
- నిబంధనలు ఉల్లంఘించి గురువుకు ఇచ్చిన దాన్ని గురుదక్షిణే అంటారు : మంత్రులు

**అమరావతి:** ప్రజాహితం కోసం కాకుండా గురుదక్షిణ పేరిట గత ప్రభుత్వం విలువైన భూములను కారుచౌకగా శారదా పీఠానికి కేటాయించిందని మంత్రులు అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. కేటాయింపుల్లో అన్ని నిబంధనలను ఉల్లంఘించారని ఆరోపించారు. శాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో శారదాపీఠం భూకేటాయింపులపై తెదేపా సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. అయితే.. గురుదక్షిణ పదం వాడటంపై ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ అభ్యంతరం వ్యక్తం చేశారు. కేటాయింపుల్లో ఉల్లంఘనలు ఉంటే



చర్యలు తీసుకోవచ్చని చెప్పారు. అయితే.. నిబంధనలు ఉల్లంఘించి గురువుకు ఇచ్చిన దాన్ని గురుదక్షిణే అంటారని మంత్రులు పేర్కొన్నారు..



## వైకాపా హయాంలో చంద్రబాబుపై

# మహాకుట్ర

- ఓ టీవీ ఛానల్ చర్చలో విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ దీనిపై చాలా స్పష్టంగా చెప్పారు
- స్కిల్ డెవలప్‌మెంట్ విభాగంలో పొరపాటు జరిగిందని తానెప్పుడూ చెప్పలేదు..
- చంద్రబాబును జైల్లో పెట్టేందుకు ఫైళ్లను మాయం చేశారని పీవీ రమేశ్ చెప్పారు
- స్కిల్ డెవలప్‌మెంట్, సీఐడీ, సీఎంవోలో ఏక కాలంలో ఫైళ్లు మాయమయ్యాయి
- సీఎంవోలోని పెద్దల జోక్యం ఉంటేనే అది సాధ్యమవుతుందని స్పష్టంగా పేర్కొన్నారు
- తన వాంగ్మూలంతో చంద్రబాబును అరెస్ట్ చేసినట్లు అవాస్తవాలు చెప్పారని పీవీ రమేశ్ వెల్లడి
- దీనిపై విచారణ జరిపించాలని గతంలో డీజీపీకి ఆయన లేఖ రాశారు
- దీనికి డీజీపీ స్పందించారా? లేదా?అనేది తేల్చాలి..ఈ అంశంపై సభలో చర్చించాలి
- ప్రభుత్వం దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలి : నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

**వైకాపా హయాంలో తెదేపా అధినేత, ప్రస్తుత సీఎం చంద్రబాబుపై మహాకుట్ర జరిగిందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు.**

**అమరావతి :** వైకాపా హయాంలో తెదేపా అధినేత, ప్రస్తుత సీఎం చంద్రబాబుపై మహాకుట్ర జరిగిందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆరోపించారు. ఓ టీవీ ఛానల్ చర్చలో విశ్రాంత ఐఏఎస్ అధికారి పీవీ రమేశ్ దీనిపై చాలా స్పష్టంగా చెప్పారన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ విభాగంలో పొరపాటు జరిగిందని తానెప్పుడూ చెప్పలేదని ఆయన తెలిపారని కోటంరెడ్డి వివరించారు. "చంద్రబాబును జైల్లో పెట్టేందుకు ఫైళ్లను మాయం చేశారని పీవీ రమేశ్ చెప్పారు. స్కిల్ డెవలప్‌మెంట్, సీఐడీ, సీఎంవోలో ఏక కాలంలో ఫైళ్లు మాయమయ్యాయని.. సీఎంవోలోని పెద్దల జోక్యం ఉంటేనే అది సాధ్యమవుతుందని స్పష్టంగా

2


## ఇక బంగారు రుణాలకూ...

# EMI చెల్లింపులు..

### యోచనలో ఆర్‌బీఐ..

**బంగారం తాకట్టు పెట్టి రుణాల తీసుకునే వారు ఇక నుంచి నెలవారీ వాయిదాల్లో అప్పు చెల్లించే పద్ధతిని తీసుకురావాలని ఆర్‌బీఐ యోచిస్తున్నట్లు సమాచారం.**



### వివేకా హత్య కేసు..

### వైకాపా ఎంపీ అవినాష్‌రెడ్డికి

# సుప్రీం నోటీసులు

**మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైకాపా ఎంపీ అవినాశ్‌రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.**

**దిల్లీ:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో వైకాపా ఎంపీ అవినాశ్‌రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. అప్రూవర్‌ను శివశంకర్‌రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డి బెదిరించాడని వివేకా కుమార్తె సునీత తరఫు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కోర్టుకు తెలిపారు. ఈ కేసులో శివశంకర్‌రెడ్డి కుమారుడు చైతన్యరెడ్డికి నోటీసులు ఇచ్చింది. అవినాశ్ బెయిల్ రద్దు చేయాలంటూ సునీత వేసిన పిటిషన్‌పై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. మరోవైపు తమపై నమోదు చేసిన కేసులను క్వాష్ చేయాలని సునీత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డి, సీబీఐ ఎస్పీ రాంసింగ్ దాఖలు చేసినా పిటిషన్‌పైనా విచారణ జరిగింది. వివేకా హత్య కేసు పరిణామాలను లూథ్రా కోర్టుకు వివరించారు. ప్రతివాదులకు సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. హైకోర్టు ఆదేశాలను సవాలు చేస్తూ సునీత, రాజశేఖర్‌రెడ్డి, రాంసింగ్ సుప్రీంను ఆశ్రయించారు.


## పోలవరం పూర్తయితే కరవుకు..

# చెక్ పెట్టినట్లే..!

### పోలవరం.. రాష్ట్రానికి జీవనాడి.. వెన్నెముక..

- అమరావతి, పోలవరం ప్రాజెక్టులను రెండు కళ్లు భావించాం
- ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు తీసుకున్నాం
- పోలవరం నిర్మాణం ఆలస్యం అవుతుందని..పట్టిసీమ ద్వారా రైతులకు నీళ్లు ఇచ్చాం
- నీటి సంరక్షణకు చర్యలు తీసుకుందాం...
- సాగునీటి సంరక్షణపై సభ్యులంతా అవగాహన పెంచుకోవాలి
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి :** పోలవరం.. రాష్ట్రానికి జీవనాడి.. వెన్నెముక అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే కరవుకు చెక్ పెట్టినట్లే అని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులపై లఘు చర్చలో భాగంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులను రెండు కళ్లుగా భావించినట్లు చెప్పారు. ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం కాకూడదనే నిర్మాణ బాధ్యతలు తీసుకున్నామన్నారు. పోలవరం నిర్మాణం ఆలస్యం అవుతుందని.. పట్టిసీమ ద్వారా రైతులకు నీళ్లు ఇచ్చామని తెలిపారు. నీటి సంరక్షణకు చర్యలు తీసుకుందామని.. సాగునీటి సంరక్షణపై సభ్యులంతా అవగాహన పెంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.



## వైకాపా పాలనతో....

**నిర్మాణ వ్యయం పెరుగుతూ వచ్చింది**

# ప్రశ్నార్థకంగా పోలవరం

- సీఎం చంద్రబాబు 2014-19 మధ్య సోమవారాన్ని పోలవరంగా మార్చుకున్నారు
- చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తయింది
- గత ప్రభుత్వం విధ్వంసాన్నే అజెండాగా పెట్టుకుందని విమర్శలు
- రివర్స్ టెండరింగ్ పేరుతో సర్వనాశనం చేసి.. ప్రాజెక్టును ప్రశ్నార్థకంగా మార్చారు
- శాసనసభలో పోలవరం ప్రాజెక్టుపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

**అమరావతి:** వైకాపా హయాంలో పోలవరం ప్రాజెక్టును ప్రశ్నార్థకంగా మార్చేశారని..



నిర్మాణ వ్యయం పెరుగుతూ వచ్చిందని తెదేపా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి విమర్శించారు. సీఎం చంద్రబాబు 2014–19 మధ్య సోమవారాన్ని పోలవరంగా మార్చుకుని పనులు ముందుకు తీసుకెళ్లారని చెప్పారు. శాసనసభలో పోలవరం ప్రాజెక్టుపై జరిగిన స్వల్పకాలిక చర్చలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు హయాంలో పోలవరం ప్రాజెక్టు 72 శాతం పూర్తయిందన్నారు. గత ప్రభుత్వం విధ్వంసాన్నే అజెండాగా పెట్టుకుందని విమర్శించారు. రివర్స్ టెండరింగ్ పేరుతో సర్వనాశనం చేసి.. ప్రాజెక్టును ప్రశ్నార్థకంగా మార్చారని ఆక్షేపించారు.

# రాష్ట్రపతి జోక్యంతోనే మణిపుర్‌లో మళ్లీ శాంతి: మల్లికార్జున ఖర్గే

**మణిపుర్‌లో శాంతిభద్రతలు అదుపుతప్పాయని, వాటిని పునరుద్ధరించేందుకు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కోరారు.**

**దిల్లీ:** ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో కొంతకాలంగా మళ్లీ హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపుతప్పాయని, వాటిని పునరుద్ధరించేందుకు ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కోరారు. ఈ మేరకు ఆయన రెండు పేజీల లేఖ రాశారు. మణిపుర్‌లో మానవహక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఫిర్యాదు చేశారు. ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేందుకు వెంటనే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మణిపుర్‌లో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల కారణంగా ఇప్పటివరకు మహిళలు, చిన్నారులు సహా 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. లక్షలాది మంది రోడ్డున పడ్డారన్నారు. కేవలం రాష్ట్రపతి జోక్యం చేసుకుంటేనే ఈ సమస్యకు పరిష్కారం



లభిస్తుందని, మళ్లీ మణిపుర్ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం సాగించగలుగుతారని లేఖలో పేర్కొన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పునరుద్ధరించడంలో సీఎం బీరేన్ సింగ్ విఫలమయ్యారని పౌరహక్కుల నేత, మణిపుర్ ఉక్కు మహిళ ఇరోమ్ షర్మిల ధ్వజమెత్తారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులకు బాధ్యత వహిస్తూ.. వెంటనే ఆయన రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని, ఇక్కడ సమస్యల పరిష్కారం కోసం ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఓ జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రంలో శాంతిని పునరుద్ధరించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు. మరోవైపు కేంద్రం తీరును కూడా ఆమె తప్పుబట్టారు. మూడో సారి ఎన్నికైన తర్వాత ప్రధాని మోదీ అన్ని రాష్ట్రాల్లోనూ పర్యటిస్తున్నారని, కానీ, మణిపుర్ ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రధాని.. అన్ని రాష్ట్రాలను సమాన దృష్టితో చూడాలన్నారు. మోదీ జోక్యం చేసుకుంటేనే మణిపుర్ సంక్షోభానికి పరిష్కారం లభిస్తుందని చెప్పారు.

## వైకాపా హయాంలో....
# చంద్రబాబుపై మహాకుట్ర

**(మొదటిపేజి తరువాయి)** పేర్కొన్నారు. తన వాంగ్మూలంతో చంద్రబాబును అరెస్ట్ చేసినట్లు అవాస్తవాలు చెప్పారని పీవీ రమేశ్ వెల్లడించారు. దీనిపై విచారణ జరిపించాలని గతంలో డీజీపీకీ ఆయన లేఖ రాశారు. దీనికి డీజీపీ స్పందించారా? లేదా?అనేది తేల్చాలి. ఈ అంశంపై సభలో చర్చించాలి. ప్రభుత్వం దీనిపై స్పందించి చర్యలు తీసుకోవాలి" అని కోటంరెడ్డి కోరారు.

## ఇక బంగారు రుణాలకూ...
# EMI చెల్లింపులు.. యోచనలో ఆర్‌బీఐ..

**బంగారం తాకట్టు పెట్టి రుణాల తీసుకునేవారు ఇక నుంచి నెలవారీ వాయిదాల్లో అప్పు చెల్లించే పద్ధతిని తీసుకురావాలని ఆర్‌బీఐ యోచిస్తున్నట్లు సమాచారం.**



అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక అవసరాలను తీర్చుకోవడం కోసం ఒక్కోసారి బంగారాన్ని తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ రుణాలు చాలా సురక్షితమే అయినప్పటికీ ప్రస్తుతానికి వీటిని వాయిదాల్లో చెల్లించే సదుపాయం లేదు. అయితే, త్వరలోనే బంగారం రుణాలను ఈఎంఐ పద్ధతిలో చెల్లించే సౌలభ్యాన్ని అందుబాటులోకి తీసుకురావాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యోచిస్తున్నట్లు సమాచారం. ఈ రుణ మంజూరులో అవకతవకలు వెలుగు చూస్తున్న నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. ప్రస్తుతం బంగారం తాకట్టు పెట్టుకుని రుణాలు ఇచ్చే సంస్థలు కస్టమర్లకు బుల్లెట్ రీపేమెంట్ ఆప్షన్ ఇస్తున్నాయి. అంటే రుణ కాలపరిమితి పూర్తయిన తర్వాత గ్రహీత తీసుకున్న మొత్తం రుణాన్ని ఒకేసారి చెల్లించాల్సి ఉంటుంది. లేదా కాలపరిమితికి ముందే రుణగ్రహీత వద్ద నిధులు అందుబాటులో ఉంటే.. అప్పటికి అసలు, వడ్డీ మొత్తాన్ని తిరిగి చెల్లించి బంగారం విడిపించుకునే సౌలభ్యం ఉంది. అయితే, ఈ రుణాల విషయంలో అవకతవకలు చోటుచేసుకుంటున్నట్లు ఇటీవల ఆర్‌బీఐ గుర్తించింది. బంగారం విలువను కట్టే విషయంలో లోపాలు, వేలం పారదర్శకంగా లేకపోవడం వంటివి వెలుగుచూశాయి. అంతేగాక, వడ్డీ కింద కొంత మొత్తం చెల్లించి బంగారం రుణాలను దీర్ఘకాలం కొనసాగించే విధానాన్ని చాలా మంది అవలంబిస్తున్నట్లు గుర్తించింది. ఈ క్రమంలోనే బంగారం తాకట్టు పెట్టి తీసుకునే రుణాలకు కూడా నెలవారీ వాయిదాల విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఆర్‌బీఐ ఇటీవల తమ సర్క్యులర్‌లో వెల్లడించినట్లు సంబంధిత కథనాలు పేర్కొన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబరు 20 నాటికి దేశంలోని బ్యాంకులు దాదాపు రూ. 1.4లక్షల కోట్ల విలువైన బంగారు రుణాలను మంజూరు చేసినట్లు ఆర్‌బీఐ గణాంకాలు చెబుతున్నాయి. అంతక్రితం ఏడాదితో పోలిస్తే ఇది 14.6శాతం ఎక్కువ కావడం గమనార్హం. బంగారం ధరలు పెరగడమే ఈ తరహా రుణాల పెరుగుదలకు కారణమని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ప్రజల డబ్బుతో విలాసాలను ఎవరూ...
# అంగీకరించరు: మంత్రి కందుల దుర్గేశ్

**అమరావతి:** వైకాపా హయాంలో రుషికొండపై 58 గదుల హరిత రిసార్ట్స్‌ను కూలగొట్టి ప్యాలెస్‌లు నిర్మించారని ఏపీ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. ఉన్నవాటి కంటే



అద్భుతమైన రిసార్ట్స్ కడతామని చెప్పి.. చివరికి సీఎం నివాసం కోసమని తెలిపారని వివరించారు. శాసన మండలిలో రుషికొండ ప్యాలెస్‌పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. ప్రజల డబ్బుతో ఇలాంటి విలాసాలు చేస్తామంటే ఎవరూ అంగీకరించరన్నారు. మరో మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్యాలెస్‌ల నిర్మాణ సమయంలో ఎవర్నీ ఆ దరిదాపులకు కూడా రానీయలేదని గుర్తుచేశారు. కళ్ల ముందు ఇంత డబ్బు దోపిడీ జరిగితే ఊరుకోవాలా?అని నిలదీశారు. అందరినీ తీసుకెళ్లి రుషికొండ నిర్మాణాలు చూపిస్తే ఇంకెవరూ ఇలా మాట్లాడరన్నారు. అంతకుముందు మండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ రుషికొండ నిర్మాణాల్లో అవకతవకలు జరిగితే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలన్నారు.

## అధికారులు తప్పు చేసినా
# చర్యలు తీసుకుంటాం

**హైడ్రా కమిషనర్ రంగనాథ్**

**అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు.**

**సంగారెడ్డి:** అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీ,



పద్మరావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. "అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండాగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం" అని కమిషనర్ వెల్లడించారు.

## తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ
# జీవో రద్దు చేసిన హైకోర్టు

**తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసింది.**

**హైదరాబాద్:** తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ జారీ చేసిన జీవోను హైకోర్టు రద్దు చేసింది. సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. ఇప్పటికే క్రమబద్ధీకరణ అయిన ఉద్యోగులను తొలగించ వద్దని ఉన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. ఇక ముందు భర్తీ చేసే ఉద్యోగాలన్నీ చట్ట ప్రకారం చేయాలని తెలిపింది. రాష్ట్రంలో ఇక నుంచి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయకుండా నోటిఫికేషన్ల ద్వారా మాత్రమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు.

# టీటీడీ మరో సంచలన నిర్ణయం..

**ఏకంగా పేరు మార్చేసిన పాలక మండలి..!**

**టెంపుల్ సిటీ తిరుపతికో మణిహారంగా నిర్మించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పేరు మార్పు వ్యవహారం చర్చగా మారింది.**

టెంపుల్ సిటీ తిరుపతి కి సరికొత్త అందాన్ని తీసుకొచ్చిన వంతెన పేరు మరోసారి మారింది. తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి స్మార్ట్ సిటీ సంయుక్తంగా నిర్మించిన




ఫ్లై ఓవర్ పేరును టీటీడీ మార్చింది. 2019 తెలుగుదేశం పార్టీ అధికారంలో గరుడ వారిధిగా ప్రారంభమైన వంతెన నిర్మాణం పూర్తయ్యాక 2023లో శ్రీనివాస సేతుగా అందుబాటులోకి వచ్చింది. ఈ ఫ్లై ఓవర్ తిరుపతి అభివృద్ధిలో మైలు రాయిగా మారిన ఫ్లై ఓవర్ తిరిగి పాత పేరుతో ఇప్పుడు దర్శనమిస్తోంది. తిరుపతికో మణిహారం గా నిర్మించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పేరు మార్పు వ్యవహారం చర్చగా మారింది. గరుడ వారిధిగా ప్రారంభమైన వంతెన నిర్మాణం పూర్తయి ప్రారంభాని కంతా శ్రీనివాస సేతుగా మారింది. 2019 మార్చి నెలలో అప్పటి టిడిపి ప్రభుత్వంలో గరుడ వారిధి గా నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. దాదాపు రూ. 684 కోట్లతో 7 కిలో మీటర్ల కు పైగా పొడవుతో నిర్మాణం పూర్తయిన ఫ్లై ఓవర్ 2023 సెప్టెంబర్ లో అందుబాటులోకి వచ్చింది. తిరుపతి స్మార్ట్ సిటీ కార్పోరేషన్, టీటీడీ సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ ను పూర్తి చేసింది. తిరుమల యాత్రికులకు, తిరుపతి ప్రజలకు అందుబాటులోకి రావడంతో ట్రాఫిక్ సమస్యలకు తెరపడినట్లు అయింది. టెంపుల్ సిటీ లో ట్రాఫిక్ సమస్య పరిష్కారంతోపాటు, తిరుమలకు వెళ్లే భక్తులకు అత్యంత అనువుగా ఫ్లై ఓవర్ అందుబాటులోకి వచ్చింది. మొత్తం నాలుగు దశల్లో వంతెన నిర్మాణం పూర్తి కాగా వారధి పొడవు 7.34 కిలో మీటర్లు ఉండగా 173 పిల్లర్లపై నిర్మాణం జరిగింది. మొత్తం నిర్మాణ వ్యయం రూ. 684 కోట్లు కాగా 67:33 నిష్పత్తిలో టీటీడీ, తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నిధుల కేటాయింపు చేశారు. 2019 మార్చిలో ఫ్లై ఓవర్ నిర్మాణానికి అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు చేత శంకుస్థాపన జరగ్గా, ఫ్లైఓవర్ నిర్మాణంలో టీటీడీ తన వాటాగా రూ.458 కోట్లు ఖర్చు చేసింది. ఆఫ్కాన్స్ సంస్థ ఏకమ్ తో కలిసి ఈ ప్రాజెక్ట్ పనులు పూర్తి చేసింది. దాదాపు 5 ఏళ్ల పాటు జరిగిన వంతెన పనులు వివిధ దశల్లో పూర్తి చేయగా 2023 సెప్టెంబర్‌లో అప్పటి సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా ప్రారంభానికి నోచుకుంది. తిరుపతి అభివృద్ధిలో కీలకంగా మారిన గరుడ వారిధి పేరు అప్పట్లో శ్రీనివాస సేతుగా మారి పోయింది. అప్పటి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి తిరుపతి కార్పొరేషన్ కౌన్సిల్ లో ఈ మేరకు పేరు మార్చి పౌరాణిక నేపథ్యాన్ని వివరించారు. ఇలా పేరు మారిన శ్రీనివాస సేతు వంతెనకు కూటమి సర్కార్ గరుడ వారధి గానే పరిగణించాలని భావించింది. ఇందులో భాగంగానే టీటీడీ ధర్మకర్తల మండలి తొలి సమావేశంలోనే ఈ మేరకు నిర్ణయం వెలువడింది. శ్రీనివాస సేతు పేరును మార్చి వంతెనకు గరుడ వారధి పేరునే కొనసాగించాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ధర్మకర్తల మండలి చైర్మన్ బీఆర్ నాయుడు ప్రకటించారు. దీంతో తిరుపతి అభివృద్ధిలో కీలకంగా కనిపించే వంతెన ఇకపై గరుడ వారధినే పరిగణించాల్సింది. ఈ మేరకు వంతెన పై గరుడవారధి పేరు కూడా అందుబాటులోకి వచ్చింది.

## దారుణం.. యువతిపై నలుగురు
# సామూహిక అత్యాచారం..

**ప్రైవేట్ వీడియోలు తీసి..**

**ప్రియురాలి పట్ల ఓ రాక్షసుడు నీచంగా వ్యవహరించాడు. ప్రేమిస్తున్నానన్నాడు.. పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు.. శారీరకంగా లొంగదీసుకున్నాడు.. ఇది చాలదన్నట్లు.. తనలోని నీచమైన వక్రబుద్ధిని ప్రదర్శించాడు. ఫ్రెండ్స్‌తో కలిసి ప్రేమించిన ప్రియురాలిపైనే దారుణానికి దిగాడు. ఈ ఘటన విశాఖ సాగర నగరంలో వెలుగులోకి వచ్చింది.**

విశాఖపట్నంలో ప్రియురాలి పట్ల ప్రియుడే నయవంచకుడిగా మారాడు. యువతితో చనువుగా ఉన్న సమయంలో వీడియో తీసి బెదిరింపులకు పాల్పడ్డాడు. ఆపై.. తన



ముగ్గురు ఫ్రెండ్స్‌కు కూడా వీడియోలు షేర్ చేశాడు.. ఆ తర్వాత నలుగురూ ఆమెతో నీచంగా వ్యవహరించారు. యువతిని బెదిరిస్తూ ఒక్కొక్కరు ఒక్కో సమయంలో ఆమెపై అత్యాచారానికి పాల్పడడం కలకలం రేపింది. చివరికి.. ప్రేమించి.. పెళ్లి చేసుకుందామని చెప్పినోడు కూడా ఆ వీడియోతో బెదిరింపులకు దిగడంతో తీవ్ర వేదనకు గురైంది. మానసికంగా కుంగిపోయింది. దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది. కానీ.. కూతురి ఆత్మహత్యాప్రయత్నాన్ని అడ్డుకున్న తండ్రి.. ఆమె వేదన వెనకున్న కారణాలపై ఆరా తీశాడు. దాంతో.. జరిగిందంతా చెప్పి కన్నీరుమున్నీరుగా విలపించింది బాధితురాలు. అయితే.. ఇలాంటి పరిస్థితులు.. ఇలాంటి అన్యాయం మరొకరికి జరగకూడదనే ఆలోచనతో విశాఖ పోలీసులను ఆశ్రయించారు బాధితురాలి కుటుంబసభ్యులు. కేసు నమోదు చేసిన పోలీసులు.. నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. నిందితుల్లో ముగ్గురు యువతి క్లాస్‌మేట్స్ ఉన్నారు.. అయితే.. పోలీసుల విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. యువతితో నేరస్థులు నలుగురు దారుణంగా ప్రవర్తించినట్లు తెలుస్తోంది.. బాధిత యువతి న్యాయ విద్యను అభ్యసిస్తోంది.. ఇక.. ఈ దారుణ ఘటనపై ఏపీ హోంమంత్రి అనిత సీరియస్ అయ్యారు. విశాఖ సీపీ శంకబ్రత బాగ్చీతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని.. బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు హోంమంత్రి అనిత..

## శివుడు కనిపిస్తాడని వెళ్తే..
# ఎలుగుబంట్లు భయపెట్టాయి..!

జిల్లాలోని మందస మండలం సువర్ణపురం గ్రామ శివాలయంలో తెల్లవారుజామున ఎలుగు బంట్లు హల్చల్ చేసాయి.కార్తీక పౌర్ణమి సందర్భంగా తెల్లవారుజామున కుటుంబ సమేతంగా శివుని దర్శనం చేసుకోడానికి వచ్చినట్లు తల్లి ఎలుగుబంటి రెండు పిల్ల ఎలుగుబంట్లు శివాలయంకి వచ్చాయి. శివాలయానికి వెళ్ళిన భక్తులు ఎలుగుబంట్లును చూసి భయంతో పరుగులు పెట్టారు. వెంటనే అటవీశాఖ సిబ్బందికి సమాచారమిచ్చారు గ్రామస్తులు. ఆలయంలోనే ఎలుగుబంట్లు తిష్ట వేయటంతో స్థానికులు కేకలు వేస్తూ ఎలుగుబంట్లును ఆలయం నుండి బయటకు తరిమి వేసారు. ఎలుగుబంట్లు సంచారంపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకోవటం లేదనీ గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఉద్దానం ప్రాంతంలో ఎలుగుబంట్లు రాత్రి,పగలు కూడా జనావాసాల్లోకి చొరబడి భయాందోళనకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్తీక మాసం కావడంతో తెల్లవారుజామున నదీ స్నానానికి వెళ్లాలన్నా, ఆలయాల్లో దీపాలు వెలిగించాలన్నా భయంగా ఉందంటున్నారు. ఎలుగుబంట్లు ఆహారం దొరక్క అరటిపళ్లు, కొబ్బరికాయలకోసం ఆలయాల్లోకి వచ్చేస్తున్నాయని తెలిపారు.

# త్వరలో.. భారత్‌లో పర్యటించనున్న పుతిన్

**రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ ప్రతినిధులు వెల్లడించారు.**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్.. త్వరలో భారత్‌లో పర్యటించనున్నారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ ప్రెస్ సెక్రటరీ దిమిత్రీ పెస్కోవ్ వెల్లడించారు. పర్యటనకు సంబంధించిన తేదీలు ఇంకా ఖరారు కాలేదని.. వీటిపై ఇరు దేశాల మధ్య సంప్రదింపులు జరుగుతున్నాయన్నారు. అయితే, వచ్చే ఏడాది ఆరంభంలో ఈ భేటీ ఉండనున్నట్లు తెలుస్తోంది. రష్యాలోని కజన్‌లో ఇటీవల జరిగిన 16వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్న మోదీ.. పుతిన్‌తో భేటీ అయ్యారు. ఆ సందర్భంగా అధ్యక్షుడితో ద్వైపాక్షిక



చర్చలు జరిపిన మోదీ.. భారత్ లో పర్యటించాలని పుతిన్‌ను ఆహ్వానించిన సంగతి తెలిసిందే. అంతకుముందు జులైలో మోదీ రష్యాలో పర్యటించగా.. మూడు నెలల వ్యవధిలోనే రెండుసార్లు పర్యటించినట్ల య్యింది. అయితే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై మరింత ఆందోళనలు, అంతర్జాతీయంగా అస్థిరతలు నెలకొంటున్న వేళ భారత్‌లో పుతిన్ పర్యటన వార్తలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

# 280 కేజీల గంజాయి పట్టివేత

**నవంబర్ 19 సూర్య న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లాలోని కొవ్వూరు మండలంలో ఉన్న కొవ్వూరు గ్రామన్ వంతెన టోల్గేట్ వద్ద సోమవారం సాయంత్రం 280 కేజీల గంజాయిని



పట్టుకున్నట్లు కొవ్వూరు పట్టణ సీఐ పి విశ్వం తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నిన్న సాయంత్రం అనగా సోమవారం నాడు నిర్వహించిన తనిఖీలో ఓ వాహనంలో గంజాయిని తరలిస్తున్నట్లు తెలుసుకుని ఆ వాహనాన్ని పట్టుకున్నామని తెలిపారు. ఈ సందర్భం గా ఇద్దరు వ్యక్తులను విచారించి అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ తో పాటు ఎస్ ఐ మరియు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు .

## చాగల్లు శాఖ గ్రంథాలయం అధ్వర్యంలో
# మహిళా దినోత్సవం



**చాగల్లు నవంబర్ 19 సూర్య న్యూస్ :** కొవ్వూరు అసెంబ్లీ పరిధిలో ఉన్న చాగల్లు మండలంలోని చాగల్లు లో ఉన్న శాఖ గ్రంథాలయంలో మహిళా దినోత్సవం మరియు గ్రంథాలయ వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు ఈ వేడుకల్లో విద్యార్థులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేచి జ్యోతి ప్రజ్వలన చేశారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ కె నరేంద్ర , రిట్రైడ్ యం ఈ ఓ కోడి నాగేశ్వరరావు , మరియు టీచర్స్ శ్రీనివాసరావు , నరసింహాచార్యులు,గంగాధర్ పాల్గొని నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో స్కూలు విద్యార్థినిలు, విద్యార్థులు పాల్గొన్నారు.


# బొలెరో వాహనం బోల్తా



**మహానంది, నవంబర్ 19, సూర్య న్యూస్** మహానంది మండలం అబ్బిపురం గ్రామ సమీపంలో ఉన్న ఐదు మామిడి చెట్ల దారిలో అరటికాయ లోడుతో వస్తున్న బొలెరో వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. బోల్తా పడ్డ సమయంలో బొలెరో పై అరటికాయలు మోసే కూలీలు లేకపోవడంతో పెద్ద ప్రమాదమే తప్పింది. వాహన చోదకుడు ఎలాంటి గాయాలు లేకుండా బయటపడ్డారు. అరటికాయ రైతుకు నష్టం వాటిల్లింది.

## వాటర్ ప్లాంట్ల పై వెంటనే...
# చర్యులు చేపట్టాలి : సిపిఐ

**రాయదుర్గం నవంబర్ 19సూర్య న్యూస్ :** వాటర్ ప్లాంట్లను తనిఖీ చేయాలంటూ సిపిఐ పేర్కొన్నారు మంగళవారం రాయదుర్గం పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి




కు సిపిఐ పార్టీ వినతిపత్రం అందజేశారు. పట్టణ కార్యదర్శి కొట్రెస్ మాట్లాడుతూ. వాటర్ ప్లాంట్లను తనిఖీ చేసి ప్రజలకు మంచినీళ్లు అందేలాగా చర్యులు తీసుకోవాలని అన్నారు. వాటర్ బాటిల్స్ వాటర్ ప్యాకెట్స్ ఐఎస్ఐ మార్క్ తోనే ఉండాలని మున్సిపల్ లైసెన్స్ అప్రూవల్ తో పాటు ఇండస్ట్రియల్ లైసెన్స్ మంచినీటి కేంద్రాలు ల్యాబ్ రిపోర్ట్ కూడా అధికారులు వాళ్లకు ఇవ్వాల్సి ఉందన్నారు. గూడ్స్ సర్వీస్ టాక్స్ కూడా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంది ఎంతవరకు ఈ నిబంధనలు పాటిస్తున్నారు అని అన్నారు. అధికారులు తనిఖీ చెయాల్సి ఉందన్నారు. పట్టణంలో న సంవత్సరాల కొద్ది అవుతున్న ఇంతవరకు ఏ అధికారి కూడా మంచినీటి కేంద్రాలు ఎలా ఉన్నాయో వాటి నిబంధనలు ప్యూరిఫైడ్ వాటర్ వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు వెంటనే తనిఖీ చేయాలని ప్రజలు ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని ఏమి చేయకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఆటోలో వెళ్లి మంచినీటి క్యాన్ లను సరఫరా చేస్తే 20 రూపాయలు 15 రూపాయలు 10 రూపాయలు రకరకాలుగా వసూళ్లు చేస్తున్నారన్నారు. మంచినీటి కేంద్రాల వద్ద ధరలు పటి కలు ఏర్పాటు చేయాలని సిపిఐ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి దుర్గన్న నాయకుల గోవిందు చౌడప్ప మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మండల కార్యదర్శిగా భుయ్యాన శ్రీను ఎన్నిక

**కుక్కునూరు నవంబర్ 19 సూర్య న్యూస్ :** కుక్కునూరులో జరిగిన 9వ మండల మహాసభలో సిపిఎం మండల కార్యదర్శిగా భుయ్యాన శ్రీను ను ఏకగ్రీవంగా మొదటిసారి



సభ్యులు మండలంలో ఎన్నుకున్నారు. ప్రజలకు ఎదురవుతున్న పలు సమస్యలపై మహాసభలో ప్రతిపాదించారు. తదనంతరం సిపిఎం నూతన మండల కమిటీని పదకొండు మంది సభ్యులతో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్ట్ నిర్వాసితుల సమస్యల పరిష్కారం, ఆదివాసీల సాగులో ఉన్న పోడు భూముల హక్కులు, మండలంలో లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని, స్థానిక సమస్యల పరిష్కారం, 18 సంవత్సరాలు నిండిన యువతకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి సాధన, ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి కోసం పనిచేయాలని భవిష్యత్తు కర్తవ్యాలను తీర్మానించారు. మండల కమిటీ సభ్యులుగా యర్రంశెట్టి నాగేంద్రరావు,యర్నం సాయికిరణ్, మేడిపల్లి బాబు, పట్ల లక్ష్మయ్య,పులదాసు రమేష్,షేక్ వలిపాషా, పట్ల సీతమ్మ,వర్స వీరస్వామి,శ్యామల లక్ష్మణరావు,ఎన్నికయ్యారు.

## కొడవలూరు పోలీస్ స్టేషన్ వద్ద రోడ్డు ప్రమాదం

**కొడవలూరు నవంబర్ 19 సూర్య న్యూస్ :** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం పోలీస్ స్టేషన్ వద్ద రోడ్డు ప్రమాదం విడవలూరు నుంచి నెల్లూరు




వెళ్తున్న 108 వాహనం క్రిందపడి ఓ మహిళ దుర్మరణం చెందింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వారు ఆగిఉన్న వాహనాన్ని తప్పించబోయి అదుపుతప్పి 108 వాహనం చక్రాల కింద పడి కొడవలూరు కు చెందిన రామమ్మ (55) అనే మహిళ చెందినట్లు తెలిపారు.

## భారత వాతావరణ శాఖ మరోసారి షాకింగ్ న్యూస్
# ఏపీకి మరో తుపాన్ గండం

### ఈనెల 23 నాటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని ఐఎండీ అంచనా
### ఏపీ రైతులు జాగ్రత్తగా ఉండాలి,వరి కోతలు కొయ్యవలసిన రైతులు అప్రమత్తంగా ఉండాలి

**అమరావతి నవంబర్ 19 సూర్య న్యూస్ :** ఏపీకి మరో తుపాన్ గండం పొంచి ఉంది. వర్షాలు లేవు అనుకున్న సమయంలో భారత వాతావరణ శాఖ మరోసారి షాకింగ్ న్యూస్ చెప్పింది. మళ్లీ భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ముఖ్యంగా ఈసారి రాయలసీమ టార్గెట్ అవుతుందని తెలిపింది. ఏపీ రైతులు జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు వరి కోతలు చేపడుతున్నారు. ఈ సమయంలో భారత వాతావరణ శాఖ షాకింగ్ న్యూస్ చెప్పింది. బంగాళాఖాతంలో ఒక తుపాన్ వచ్చే అవకాశం ఉందని వెల్లడించింది. అందుకు సంకేతాలు ఆగ్నేయ బంగాళాఖాతంలో కనిపిస్తున్నాయని తెలిపింది. ప్రస్తుతం అక్కడ ఒక ఆవర్తనం ఏర్పడుతోంది. ఆ ఆవర్తనం క్రమంగా బలపడుతూ ఈనెల 23 నాటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది. ఆ అల్పపీడనం క్రమంగా బలపడుతూ పశ్చిమం, వాయవ్య దిశగా



కదులుతుందని ఆ తర్వాత అది మరింత బలపడి తుపాన్ గా మారే అవకాశం ఉందని కూడా ఐఎండీ చెబుతోంది. చివరకు అది నవంబర్ 26, 27 తేదీల్లో శ్రీలంకకు ఉత్తరం వైపుగా వస్తుందని ఐఎండీ సూచిస్తోంది. ఈ తుపాన్ ప్రభావం దక్షిణాది రాష్ట్రాలతోపాటు వాటిలోనే భాగమైన ఏపీపై ఎక్కువగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా రాయలసీమలోని అన్ని జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. దక్షిణ కోస్తాలోని నెల్లూరు జిల్లాలపై కూడా తుపాన్ ప్రభావం ఉంటుందని చెప్పారు. ఈ హెచ్చరికలను లెక్కలోకి తీసుకుని రైతులు తుపాన్ వచ్చే లోపే వరికోతలను పూర్తి చేసుకోవడం మంచిది. వరిని బయట ఆరబెడితే వర్షం వచ్చే లోపే వాటిని అక్కడి నుంచి తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవడం మేలు. తుపాన్ వస్తే వర్షం పడితే వరి ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం వరి కొనుగోళ్లను ప్రారంభించింది. రైతులు త్వరగా కోతలు చేపట్టి అమ్ముకుంటే వర్షం నుంచి తప్పించుకున్నట్లు అవుతుంది.

## మా కాలనీకి బస్సు షెల్టర్ ఏర్పాటుకు...
# చర్యులు తీసుకోండి

### తాసిల్దార్ కు వినతిపత్రం అందించిన నక్కలగుట్ట కాలనీ వాసులు

**సోమందేపల్లి నవంబర్ 19 సూర్య న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ చౌడేశ్వరి ( నక్కలగుట్ట



)కాలనీ వద్ద బస్సు షెల్టర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని,సోమందేపల్లి తాసిల్దార్ కు వినతి పత్రం అందించిన శ్రీ చౌడేశ్వరి( నక్కలగుట్ట) కాలనీవాసులు, సుమారు 500 కుటుంబాలకు పైగా కాలనీలో ప్రజలు నివసిస్తున్నారని,అక్కడ బస్సు షెల్టర్ లేక మహిళలు,వృద్ధులు, వికలాంగులు, కాలనీ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, అందువలన బస్సు షెల్టర్ ఏర్పాటు కు చర్యలు తీసుకొని బస్సు షెల్టర్ ఏర్పాటు చేయాలని తాసిల్దార్ గారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్, మైలార్ యాదవ్, ఆచారి, వడ్డే రామచంద్ర, ఓబులేసు యాదవ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## గోరంట్ల జామియా మసీదు ప్రాంతంలో
# టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

**గోరంట్ల నవంబర్ 19 సూర్య న్యూస్** గోరంట్ల పట్టణ కేంద్రంలోని నాలుగో వార్డు జామియా మసీదు ప్రాంతంలో పార్లమెంట్ మైనారిటీ సెల్ కార్యదర్శి షేక్ అజంతుల్లా ఆధ్వర్యంలో



మంగళవారం జోరుగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీ సంక్షేమ మరియు చేనేత శాఖామంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు నూతనంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు తో ఐదు లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించి టిడిపి సభ్యత్వ నమోదు తో నాయకులకు, కార్యకర్తలకు అండగా ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం లో ప్రతి ఒక్కరూ భాగస్వాములై సద్వినియోగం చేసుకోవాలని సభ్యత్వ నమోదును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ నాయకులు దేశ్ ముఖ్ సలీం భాష,మహబూబ్ ఖాన్, ఏటిఏస్ చాంద్ భాషా,కే. అన్వర్ సాబ్,నూర్ బాషా, దస్తగిర్ సాబ్,చోటు తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూజివీడు సీడ్స్ వారి అన్నపూర్ణ...
# 7373తో అధిక దిగుబడి

**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 19 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పరిధిలోని శ్రీనివాస్ నగర్ గ్రామానికి చెందిన కీత శోభన్ అన్నపూర్ణ 7373 వరిపై మంగళవారం క్షేత్ర



ప్రదర్శన నిర్మించడం జరిగింది. సేల్స్ మేనేజర్ నాగయ్య మాట్లాడుతూ గత 50 సంవత్సరాల పైగా రైతులకు నాణ్యమైన,ఆధునిక పద్ధతిలో విత్తనాలు అందించడం ద్వారా ఖర్చులు తగ్గి దిగుబడును పెరుగుతున్నాయి అన్నారు. అందులో భాగంగా వచ్చిన అన్నపూర్ణ 7373 ఫలితాలు ఇస్తూ అగ్గి తెగులు,దోమపోటు తట్టుకుంటుంది. వర్షానికి గాలికి కిందపడదు సమర్ధవంతంగా



తట్టుకుంటది అన్నారు. ప్రతి కంకిలో అధిక గింజలు ఉండడంతో దిగుబడి అధికంగా వస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు. రైతు మాట్లాడుతూ ఖర్చు తక్కువ దిగుబడి అధికం అని అన్నారు. కార్యక్రమంలో రైతులు నారాయణ రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి,కొండేటి సైదులు,ఎండిఓబి. వీరబాబు,నాగరాజు, రైతులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పురాతన శివాలయం పునర్నిర్మాణానికి
# నిధులు ఇవ్వండి

### దేవాదాయ శాఖ మంత్రికి నాగసముద్రం గ్రామస్తుల విజ్ఞప్తి
### ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి మంత్రిని కలిసిన గ్రామస్తులు
### టిటిడి ద్వారా నిధులు కేటాయించాలని విజ్ఞప్తి
### సానుకూలంగా స్పందించిన దేవదాయ శాఖ మంత్రి

**శ్రీ సత్యసాయి బ్యూరో నవంబర్ 19 సూర్య న్యూస్** శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలం నాగసముద్రం గ్రామంలోని పురాతన శివాలయం




పునర్నిర్మాణానికి నిధులు ఇవ్వాలని, దేవాదాయ శాఖ మంత్రిని గ్రామస్తులు కోరారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అమరావతిలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను గ్రామస్తులు కలిశారు. శివాలయం పునర్నిర్మాణానికి సంబంధించిన అంశం గురించి దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. దీంతో ఎమ్మెల్యే సునీత గ్రామస్తులతో కలసి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గ్రామంలో 50 సెంట్లు స్థలంలో పురాతన శివాలయం ఉందని,అయితే ఆలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో పునర్నిర్మాణానికి కొందరు దాతలు ముందుకు వచ్చారని,అయితే తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా నిధులు వచ్చే విధంగా చూడాలని మంత్రికి గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే సునీతతో పాటు గ్రామస్తుల విజ్ఞప్తిపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించారని, వెంటనే దేవాదాయ శాఖ ఇంజనీర్ల ద్వారా అంచనాలు వేయించి నిధులు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారని, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించడమే...
# తెలుగుదేశం పార్టీ ముఖ్య లక్ష్యం

### 4వ డివిజన్ ఏపీఐఐసీ కాలనీలో పర్యటించిన ఎంపీ, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్
### జమైకా అపార్టుమెంట్ వాసుల సమస్య పరిష్కారానికి కృషి

**విజయవాడ నవంబర్ 19 సూర్య న్యూస్** తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రజా సమస్యల పరిష్కరించడమే ప్రధాన లక్ష్యమని ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ చెప్పారు. తూర్పు నియోజకవర్గ పరిధిలోని 4వ డివిజన్‌లో ఏపీఐఐసీ కాలనీలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్, ఎంపీ కేశినేని శివనాథ్, మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్రతో కలిసి మంగళ వారం ఉదయం పర్యటించారు. జమైకా అపార్ట్మెంట్ వాసులకు ఎప్పటినుంచో ఉన్న తాగునీటి సమస్య పరిష్కారం కోసం ప్రత్యేకంగా. సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే తెలుగుదేశం పార్టీ ముఖ్య లక్ష్యమని చెప్పారు. జమైకా అపార్ట్మెంట్ వాసులు ఎప్పటి నుంచో తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఈ సమస్యలను అసలు పట్టించుకోలే దన్నారు. ఇలాకు జమైకా అపార్ట్మెంట్ వాసులకు మధ్య చిన్న గీత వంటి సమస్య వల్ల ఈ సమస్య ఉత్పన్నమైందని చెప్పారు. అందువల్లనే తాను, ఎమ్మెల్యే గద్దె రామ మోహన్, మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులను కూర్చోబెట్టి సమస్యను పరిష్కరించడానికి చూస్తున్నామని తెలిపారు






. ఈ సమస్యను అతి త్వరలోనే పరిష్కరించి జమైకా అపార్ట్మెంట్ వాసులకు తాగునీటిని అందిస్తామని అన్నారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ డివిజన్‌లోని జమైకా అపార్టుమెంట్‌లో సుమారు 500 కుటుంబాల నివాసం ఉంటున్నాయని, వారి సమస్యలను పరిష్కరించడం తమ బాధ్యత అని తెలిపారు. ఇలా, మున్సిపల్ కమీషనర్ కూర్చుని సమస్యలపై చర్చించుకోవడం ద్వారా సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నామ న్నారు. అధికారులు కూర్చుని చర్చించుకున్నా పరిష్కారం కాకపోతే మంత్రి లేదా ముఖ్యమంత్రి స్థాయిలో ఈ సమస్యలపై చర్చించి పరిష్కరిస్తామని చెప్పారు. జమైకా అపార్ట్‌మెంట్ వాసులకు తాగునీరు అందించే బాధ్యత ఎమ్మెల్యేగా తనపై, ఎంపీగా కేశినేని శివనాథ్‌పై ఉందన్నారు. తప్పకుండా జమైకా అపార్ట్‌మెంట్ వాసులకు తాగునీటిని అందిస్తామని చెప్పారు. ప్రతి ఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్ ఇస్తామని తమ ఎన్నికల మ్యానిఫెస్టోలోనే ఉందన్నారు. సాధ్యమైనంత తక్కువ ఖర్చుతోనే వీరికి తాగునీటిని అందిస్తామని చెప్పారు. అతి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జాస్తి సాంబశివరావు, ముమ్మనేని ప్రసాద్, గొల్లపూడి నాగేశ్వరరావు, పాతూరి సాంబశివరావు, సుంకర దుర్గా ప్రసాద్, ఎస్ ఈ. శేషుకుమార్, ఇంజనీరింగ్ విభాగం అధికారులు శ్రీనాథ్ రెడ్డి, సామ్రాజ్యం తోపాటు స్థానిక పెద్దలు కోడూరు ఆంజనేయ వాసు, పచ్చలరావు సీతారామయ్య, ఈడ్పుగంటి వేణుగోపాలరావు, త్రిపురనేని చందు, షేక్ జానీ, బర్మా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో...

# ఉచిత కంప్యూటర్ శిక్షణ

**కర్నూలు బ్యూరో నవంబర్ 19 సూర్య న్యూస్ :** కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ




ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఈనెల 25 నుండి ఉచిత కంప్యూటర్ శిక్షణ అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు శిక్షణ సంస్థ నిర్వాహకులు తెలిపారు. ఇందులో 30 సీట్లు మాత్రమే ఉన్న ఈ శిక్షణ కార్యక్రమంలో ఈనెల 25 నుండి కొత్త బ్యాచ్ కు శిక్షణ ప్రారంభమవుతుందని వారు పేర్కొన్నారు. ఇంటర్, డిగ్రీ, డిప్లొమా పూర్తిచేసిన యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని, శిక్షణకు ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈనెల 20న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సంస్థ సిబ్బంది తెలిపారు. మరిన్ని వివరాలకు పద్మశాలి వీరేష్ (9010003132) ఫోన్ నంబరును సంప్రదించాలని వారు కోరారు.

# ఎక్కడ ఏం అవసరం వచ్చినా మేము ఉంటాం

**ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి విపిఆర్ ఫౌండేషన్**

**కొడవలూరు నవంబర్ 19 సూర్య న్యూస్** నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం కొడవలూరు మండలం చంద్రశేఖరపురం ఏకలవ్య గురుకుల పాఠశాలలో ఫుడ్






పాయిజన్ తో బాధపడుతున్న విద్యార్థులు 2వ రోజుకి మరో 41 మంది అస్వస్థతకు గురైన విద్యార్థులు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఆదేశాలతో ప్యూరిఫై వాటర్ ని అందిస్తున్న విపిఆర్ ఫౌండేషన్ విద్యార్థులు ఆరోగ్య పరిస్థితిపై ఎప్పటికప్పుడు వైద్యులను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అలాగే ఏ టైం లో అయినా మాకు తెలిస్తే నేను స్పందిస్తామని రాత్రి 10 గంటలకు వచ్చి అన్ని తెలుసుకొని వైద్య సిబ్బందిని పిలిపించి వాళ్లకి ఎటువంటి సదుపాయం కావాలో ఉండు మరి చెప్పారు ఏం అవసరం ఉన్న మాకు చెప్పండి ఎప్పుడు మీ అందుబాటులో ఉంటామని అన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు ప్రతి ఒక్కరూ పరుగులతో లేరు అధికారులు అందరూ హాజరై తమ సమస్యలు తెలుసుకొని వెంటనే దాన్ని చేపిస్తామని పిల్లలందరికీ ఆరోగ్యం ఉండేలా చూస్తామని అన్నారు.

# పర్యాటకానికి అవకాశాలు ఉన్న ప్రాంతం కోనసీమ

**ప్రసిద్ధి చెందిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం లాంటి పుణ్యక్షేత్రాలు కొలువై ఉన్న ప్రాంతం**

**తద్వారా జిల్లా అభివృద్ధి చెందుతుంది...శాసనసభలో ఎమ్మెల్యే సత్యానందరావు**

**ఆత్రేయపురం నవంబర్ 19 సూర్య న్యూస్** పర్యాటకానికి అన్ని అవకాశాలు ఉన్న ప్రాతం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంతం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు



సత్యానందరావు మంగళవారం జరిగిన శాసన సభ సమావేశంలో ప్రస్తావించారు. ఆయన మాట్లాడు తూ పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన ప్రాంతం అయిన కోనసీమ పారిశ్రామికంగా వస తులు వున్నా వెనుకబడి ఉందని, కేరళ తరహాలో పర్యాటకంగా అభివృద్ధికి కృషి చేయాలని పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ కి విజ్ఞప్తి చేశారు.గోదావరి నది జలపాతాలు,ఆహ్లాదకరమైన వాతావరణం,పచ్చని పైర్లు కలిగిన కోనసీమ ప్రాంతాన్ని పర్యావరణ పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.అలాగే ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో కోరిన కోర్కెలు తీర్చే ఏడు శనివారాల దేవుడిగా ప్రసిద్ధి చెందిన వెంకటేశ్వర స్వామి ఆలయానికి ప్రతీ శనివారం సుమారు 80 వేల మంది భక్తులు వస్తారని,అలాగే మందపల్లి శనీశ్వర స్వామి ఆలయం,అయినవిల్లి విఘ్నేశ్వర స్వామి ఆలయం,అంతిర్వేది లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వంటి పుణ్యక్షేత్రాలు ఎన్నో ఉన్న ప్రాంతం కనుక దేవాలయాల పర్యాటక ప్రదేశాలుగా కూడా అభివృద్ధి చేయాలని కోరారు.కోనసీమ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందితే తద్వారా జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే సత్యానందరావు పర్యాటక మంత్రి దృష్టికి తీసుకెళ్లారు

# మాజీ ఎంపీటీసీ నవకోటి నారాయణప్ప మృతి

**మృదేహానికి నివాళులర్పించిన సోమందేపల్లి మండలం వైసిపి నాయకులు**

**సోమందేపల్లి నవంబర్ 19 సూర్య న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలోని వినాయక నగర్ కు చెందిన ఎంపీటీసీ నవకోటి శివ, తండ్రి



నవకోటి నారాయణప్ప, గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరు లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం అందరికీ తెలిసినదే, నవకోటి నారాయణప్ప ను వైసిపి జిల్లా అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కురుబ ఉషశ్రీ చరణ్,నవకోటి నారాయణప్పను పరామర్శించి వచ్చిన విషయం తెలిసినదే, కానీ సోమవారం రోజు నవకోటి నారాయణప్ప, మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైసీపీ నాయకులు రమాకాంత్ రెడ్డి, జెడ్పిటిసి డీ.సీ అశోక్,నవకోటి శివకు కుటుంబానికి ధైర్యం చెప్పి, మాజీ ఎంపీటీసీ నవకోటి నారాయణప్ప, మృదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి వైసీపీ నాయకులు ట్రాక్టర్ శ్రీరాములు, పట్టణ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు,ఎంపీటీసీ కురుబ ఆంజనేయులు (సాయిరాం),పట్టణ ఉపాధ్యక్షులు గట్ట మంజునాథ్,ఇమామ్ వలి,సూర్యప్రతాప్ రెడ్డి,డీలర్ బాబు, వార్డు మెంబర్ గూడూరు రమేష్, వార్డు మెంబర్ మురళి, నక్కలగుట్ట రఘునాథరెడ్డి,ఎస్సీ నాగరాజు, గాజుల సంజీవ రాయుడు, దేవాంగం శివప్రసాద్, నక్కలగుట్ట విశ్వనాథ్, ఎస్సీ రమేష్, కలర్ ఫ్యాక్టరీ కృష్ణారెడ్డి, కురుబ కిష్ట,బాబావాలి, మండ్లీ శ్రీరాములు, లక్ష్మీనారాయణ, చాకలి రంగనాథ్ వైసిపి సోషల్ మీడియా ఇంచార్జ్ ఈడిగ శివప్రసాద్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# లోకాయుక్త, హెచ్ఆర్సీ లను తరలించవద్దు

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగస్వామి..మూడు రోజులపాటు న్యాయవాదుల విధుల బహిష్కరణ**

**పత్తికొండ నవంబర్ 19 సూర్య న్యూస్** జిల్లా కేంద్రం కర్నూలులో ఉన్న లోకాయుక్త, జాతీయ మానవహక్కుల కమిషన్(హెచ్ ఆర్ సీ) కార్యాలయాలతో పాటు వక్స్ ట్రిబ్యునల్ లను అమరావతికి తరలించే ప్రయత్నాలను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి.రంగస్వామి, ప్రధాన కార్యదర్శి హెచ్ మహేశ్, సీనియర్ న్యాయవాదులు ఎల్లారెడ్డి, కారప్ప, సత్యనారాయణ, అవుల శేఖర్, సురేంద్ర కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం గత ప్రభుత్వం కర్నూలులో ఏర్పాటు చేసిన లోకాయుక్త, జాతీయ మానవ హక్కుల కమిషన్ తోపాటు వక్ఫ్ ట్రిబ్యునల్ లను ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమరావతికి తరలించడం సబబు కాదన్నారు. ఎన్నికల ముందు అధికారం లోకి వస్తే కర్నూలు లో హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని సీఎం చంద్రబాబు నాయుడు గారు హామీ ఇచ్చారని, వెంటనే అమలు చేయాలని



డిమాండ్ చేశారు. వారు ఇచ్చిన హామీ అమలు చేయక పోగా, ఇప్పుడు కర్నూలులో ఉన్న కార్యాలయాలను కూడా అమరావతికి తరలిస్తే రాయలసీమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. కర్నూలు లో ఏర్పాటు చేసిన లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ తో పాటు వక్ఫ్ ట్రిబ్యునల్ లను అమరావతికి తరలించవద్దని కర్నూలు,అనంతపురం జిల్లాల బార్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించాలని తీర్మానాలు చేశారన్నారు. అదేవిధంగా పత్తికొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి 22వరకు మూడు రోజులపాటు విధులు బహిష్కరిస్తున్నామని, వివిధ రూపాలలో నిరసనలు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రవికుమార్, కోశాధికారి రాజశేఖర్, సహాయ కార్యదర్శి వాసు, న్యాయవాదులు హెచ్ కే లక్ష్మన్న, వెంకట్రాముడు, హుల్తెన్న, మల్లికార్జున, నరసింహయ్య, బాలబాష, నాగ లక్ష్మయ్య, నారాయణ స్వామి, జటంగిరాజు, సుధాకృష్ణ, శ్రీకాంత్ రెడ్డి, అరుణ్ కుమార్,రాజవర్ధన్ రెడ్డి, నెట్టేకల్లు, రజాక్ ,నాగరాజు, క్రాంతినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే

# పనులు ప్రారంభించండి

**అసెంబ్లీలో రాప్తాడు రైతుల ఆవేదనను వినిపించిన ఎమ్మెల్యే పరిటాల సునీత**


**గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఎంతోమంది రైతులు నష్టపోయారు**

**ఆరోజు భూములు ఇచ్చిన రైతులకు నేటి ధరల ప్రకారం పరిహారం ఇవ్వాలి**

**పీఏబీఆర్ కుడికాలువ ద్వారా 53 చెరువులకు నీరు అందించాలి**

**సభ దృష్టికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీత**


**రాప్తాడు నవంబర్ 19 సూర్య న్యూస్** గత ఐదేళ్లుగా రాప్తాడు నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీ దృష్టికి తీసుకొచ్చారు.



మంగళవారం ఆమె అసెంబ్లీలో పేరూరు ప్రాజెక్టుతో పాటు పీఏబీఆర్ పరిధిలోని రైతులు పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.పెన్నా నదిపై సుమారు 66 ఏళ్ల క్రితం పేరూరు ప్రాజెక్టు నిర్మించారని, ఆ రోజుల్లోనే 1.08 టీఎంసీల కెపాసిటీతో, ఒకకోటి 69 లక్షల రూపాయలు వెచ్చించి రిజర్వాయర్ నిర్మించారని గుర్తు చేశారు. అయితే రిజర్వాయర్ నిర్మించి 66 ఏళ్ళు పూర్తయినా, ఇప్పటివరకు కనీసం 16 సార్లు కూడా పూర్తిస్థాయిలో నీరు రాలేదన్నారు. 2012 సంవత్సరంలో అప్పటి ప్రతిపక్ష నేత హెూదాలో చంద్రబాబు పాదయాత్ర చేస్తున్న సమయంలో పేరూరు ప్రాజెక్టుకు హంద్రీనీవా జలాలు ఇస్తానని హామీ ఇచ్చారన్నారు.2012లో ఇచ్చిన హామీ ప్రకారం 804 కోట్ల రూపాయలతో హంద్రీనీవా నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరు అందించే విధంగా చర్యలు చేపట్టారన్నారు.ఇందుకోసం 54 కిలోమీటర్ల మేర కాలువ,నాలుగు లిఫ్ట్ ఇరిగేషన్లు,సోమరవాండ్లపల్లి,పుట్ట కనుమ రిజర్వాయర్లు నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు.ఇందుకోసం 2000 ఎకరాలు భూమి కూడా సేకరించేందుకు చర్యలు చేపట్టారన్నారు.రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి వెయ్యి ఎకరాలు ఇచ్చారన్నారు.అయితే ఇందులో కేవలం 95 ఎకరాలకు మాత్రం కేవలం ఐదు కోట్ల రూపాయలు మాత్రమే చెల్లించారన్నారు.కానీ ఆ తర్వాత వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అప్పటి ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి చేతకానితనం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు, ప్రతిపాదించిన ప్రాజెక్టులు నిర్మించకుండా కొత్త డిజైన్లు తీసుకొచ్చారన్నారు.కనీసం ఒక్కఎకరా కూడా భూమి సేకరించలేదని విమర్శలు చేశారు.భూములు ఇచ్చిన రైతులు ఐదేళ్లపాటు పంటను కూడా కోల్పోయారన్నారు.వర్షం వల్ల ప్రాజెక్టుకు నీరు చేరితే.దిగువ ప్రాంతాలకు విడుదల చేసేందుకు గేట్లను ఎత్తే క్రమంలో మూడు గేట్లు విరగ్గొట్టారని దానివలన నీరంతా ఏరుపాలైందన్నారు. నేటికీ ఇక్కడ భూములు ఇచ్చిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేరూరు ప్రాజెక్టుకు నీరు వస్తుందన్న ఆశలతో ఉన్నారన్నారు.అందుకే ప్రస్తుత ధర ప్రకారం భూములు ఇచ్చిన రైతులందరికీ నేటి ధరల ప్రకారం పరిహారం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మరోవైపు పీఏబీఆర్ కుడికాలువ ద్వారా అనంతపురం జిల్లాలో 29 చెరువులు, శ్రీ సత్యసాయి జిల్లాలో 24 చెరువులు మొత్తం ఉమ్మడి జిల్లాలో 53 చెరువులకు నీరు అందించాల్సిన పరిస్థితి ఉందన్నారు. ఇందుకోసం ఐదు నుంచి ఏడు టీఎంసీల నీరు అవసరం ఉందన్నారు ప్రభుత్వం ఈ ప్రాంత రైతులను దృష్టిలో ఉంచుకొని 5 నుంచి 7 టీఎంసీలు నీటిని పీఏబీఆర్ కుడికాలువకు విడుదల చేయాలని పరిటాల సునీత విజ్ఞప్తి చేశారు.

# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై సస్పెన్షన్ వేటు

**శ్రీ సత్యసాయి బ్యూరో నవంబర్ 19 సూర్య న్యూస్** గోరంట్ల మండలంలో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జిల్లా



అధ్యక్షులు చర్యలు తీసుకున్నారు. పెనుకొండ నియోజకవర్గంలో ముగ్గురు సీనియర్ నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. బాచన్నపల్లి కె. బాబు (బుల్లెట్ బాబు) గోరంట్ల సర్పంచ్ భర్త నాగే నాయక్,పాటూరి శంకర్ రెడ్డి (కలిగేరి శంకర్ రెడ్డి)లను పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్టు ఫిర్యాదులు వచ్చిన నేపధ్యంలో పార్టీ క్రమశిక్షణా చర్యల కింద పార్టీ నుంచి తొలగించినట్లు వైసిపి కేంద్ర పార్టీ కార్యాలయం పార్టీ లెటర్ ప్యాడ్ లో ప్రెస్ నోట్ విడుదల చేశారు.

# ఎమ్మిగనూరు లో సైబర్ నేరాలపై అవగాహన

**రోజురోజుకూ పెరుగుతున్న నేరాలు...పోలీసుల విస్తృత అవగాహన కార్యక్రమాలు**

**అనవసర లింక్‌లు క్లిక్ చేయొద్దు,,ఓటీపీ పాస్‌వర్డ్లు ఎవరికీ చెప్పొద్దు**

**డిజిటల్ అరెస్టులు ఏమి లేవు ... సైబర్ నేరాగాళ్ళు చేసే మోసాలు నమ్మకండి.**

**ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే సంఘటన జరిగిన వెంటనే 1930 నెంబర్ కి డయల్ చేసి సమాచారం అందించండి : జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్**

**ఎమ్మిగనూరు టౌన్ నవంబర్ 19 సూర్య న్యూస్ :** ప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని, వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మిగనూరు లో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ ఆధ్వర్యంలో స్థానిక పెద్ద పార్క్ నుండి సోమప్ప సర్కిల్ వరకు ర్యాలీలో నిర్వహించి, జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్, డీఎస్పీ ఉపేంద్ర బాబు, టౌన్ సీఐ, రూరల్ సీఐ, , విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు ప్రజల డబ్బులు దోచుకుంటున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇతర యాప్‌లు, లింకులు, ఈ మెయిల్స్‌తో హ్యాకర్లు మోసాలకు పాల్పడు తున్నారు. దీంతో పోలీసులు అప్రమత్తమై నేరాల నియంత్రణపై దృష్టిపెట్టారు. ప్రజలు, విద్యార్థులు, యువకులు వారి ఉచ్చులో పడకుండా విస్తృతంగా ఎమ్మిగనూరు లో అవగాహన కల్పించరు. ఏదైనా ఆపదలో ఉంటే 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచిం చారు. సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాల న్నారు. మోసాలకు గురైతే 1930 నంబర్‌కు డయల్ చేయాలన్నారు. అనవసర లింక్‌లను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు, నష్టాలపై వివరిస్తున్నారు. గుర్తుతెలియని, అపరిచిత వ్యక్తులతో ఫోన్‌కాల్స్, వాట్సాప్, ఫేస్‌బుక్, చాటింగ్‌కు దూరంగా ఉండాలని, ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు డిఎస్పి ఉపేంద్ర బాబు, సిఐలు ప్రసాద్, అబ్దుల్ గౌస్, సైబర్ ల్యాబ్ సిఐ వేణుగోపాల్, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ సిఐలు విక్రమ సింహ, శ్రీనివాసులు, రామాంజులు, గంగాధర్ రావు, సైబర్ ల్యాబ్ టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు








# ప్రత్తి రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు వ్యవసాయ అధికారి నర్మద

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరోనవంబర్ 19 సూర్య న్యూస్** జిల్లా లోని సుజాతనగర్ మండలంలో రైతులు పండించిన పంటను దళారీల చేతిలో మోసపోకుండా ప్రత్తి రైతులు అందరూ ప్రత్తిని తీసాక



ఆరబెట్టుకొని తేమ శాతం12 వచ్చే వరకు ఉండేలా చూసుకొని ప్రత్తిని మండలంలోని ఉన్న జిన్నింగ్ మిల్లుకు సీసీఐ ద్వారా అమ్ముకొని నష్టం జరగకుండా చూసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా రైతులు దళారులకు అమ్మి గిట్టుబాటు ధర రాక బాధపడుతున్నారని ఈ విషయం తెలుసుకొని రైతులకుకొన్నిసూచనలుతెలియజేస్తున్నామన్నారు ప్రత్తి కొనుగోలు చేసే కొంతమంది దళారులకు అమ్మ కోవద్దని కొనుగోలుదారులకు లైసెన్స్ లేకుండా పత్తి కొనుగోలు చేస్తున్నారని రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసుకుని లాభాల బాటలో ఉంటున్నారని అందుకే ప్రతి ఒక్క రైతు ప్రత్తి ని నేరుగా మండలంలోని జిన్నింగు మిల్లు సిసిఐ కేంద్రం ద్వారా అమ్ముకోవాలని ట్రేడర్స్ కి అమ్మడం వల్ల రైతుకు సరైన గిట్టుబాటు ధర రాకపోవడం జరుగుతుంది అన్నారు రైతులు ప్రత్తిని ఆరబెట్టుకొని 12 శాతం వచ్చాకే అమ్ముకోవాలని రైతు ఇంట్లో ఉన్న ప్రత్తి తేమ శాతం ఎంత ఉందో తెలుసుకోవడానికి సంబంధించిన ఏఈఓల ని సంప్రదించాలని వారి దగ్గర తేమశాతం చూసే యంత్రాలు అందుబాటులో ఉన్నాయి అన్నారు. సుజాతనగర్ మండలంలో ఉన్న ముగ్గురు ఏ ఈ ఓ ల దగ్గర యంత్రాలు అందుబాటులో ఉన్నాయి రైతులు ఈ సదా అవకాశాన్ని ఉపయోగించుకొని ప్రత్తి రైతు నష్టం జరగకుండా చూసుకోవాలని ఆమె తెలిపారు

# 26వ తేదీలో మహా ప్రదర్శనాల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : సిపిఎం

**రాయదుర్గం నవంబర్ 19 సూర్య న్యూస్** ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద సిఐటియు, రైతు సంఘం నాయకులతో మంగళవారం రాయదుర్గం పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడి వర్కర్లతో కలిసి నవంబర్ 26 వ తేదీలో జరిగే నిరసన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బిహెచ్ రాయుడు మాట్లాడుతూ. ప్రజల ఆస్తులను ఆదోని కార్పొరేట్ కంపెనీలకు తాకట్టు పెట్టి విధంగా మోడీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని. మోడీ 10 సంవత్సరాల పరిపాలన కాలంలో ఆదాని ఆస్తులు ప్రపంచ కుబేరుల లో రెండు స్థానానికి తీసుకో రావడంలో మోడీ నిరంతరం శ్రమ చేస్తున్నారని అన్నారు,మూడు ఎన్నికల్లో సందర్భంలో ఈ దేశానికి కాపులాగా ఉంటానని ప్రజల ఆస్తికి బారోస్తా ఇస్తానని అన్న మోడీ మాటలు ఏమయ్యాయి అని విమర్శించారు, జనాభా 142 కోట్లు దేశ 165 లక్షల కోట్లు ఆదాయం ఏడాదికి 24 లక్షల కోట్లు జీఎస్టీ ద్వారా నేరుగా కేంద్రానికి విపరీతంగా



పెరుగుతున్న ఆదాయం అయినా మోడీ ప్రభుత్వం అప్పులు ఎవరికోసం చేస్తున్నారని ప్రశ్నించారు., కార్పొరేట్ కంపెనీల కోసం పనిచేస్తున్నాడు తప్ప దేశంలో ఉన్నటువంటి పేద బడుగు బలహీన వర్గాలకు ప్రజానీకం కోసం కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సొమ్మును ఆదానికి దోసి పెట్టారని గ్యాస్. పెట్రోల్. డీజిల్ ధరలు. నత్యవసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై మోయాలేని భారాలను మోపెరన్నారు. నిరుద్యోగ్యం రోజురోజుకు పెరిగిపోతుందని ఉపాధి కూలి రూ 600 పెంచాలని 200 రోజులు పని దినాలు కల్పించి పట్టణాలకు విస్తరించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాల అమలు చేస్తున్నారని పెట్టుబడుదారులకు కార్పొరేట్లకు కొమ్ము కాస్తున్నారని తెలిపారు. బ్యాంకు రుణాలు పంట నష్టపరిహారం పంటల బీమా ఇవ్వాలని కోరారు. ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, నాయకులు, మధు, తిమ్మరాజు, అంజి, శంకర, సీనియర్, నాయకులు, నాగరాజు, ఉమేష్, తిప్పేస్వామి, అంగన్వాడి వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## రి సర్వే అర్జీలను డిసెంబర్ 31 లోపు

# పరిష్కరించాలి

**గొర్రెల యూనిట్లను లబ్ధిదారులతో ఏర్పాటు చేయించే విధంగా చర్యలు చేపట్టండి**

**ఈ క్రాప్ ఫిబ్రవరి 15వ తేదీ నాటికి పూర్తి చేసే విధంగా చర్యలు**

**వివిధ అంశాలపై సమీక్షలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి. రంజిత్ భాష**

**కర్నూలు బ్యూరో నవంబర్ 19 సూర్య న్యూస్ :** రీ సర్వే అర్జీలను డిసెంబర్ 31 వ తేదీ లోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ భాష రెవిన్యూ అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆదోని పట్టణంలోని విమల రెసిడెన్సీలో ఆదోని డివిజన్










రెవెన్యూ అధికారులు మరియు ఇతర శాఖల అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేసి అందులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ పి జి ఆర్, ఆర్ఎస్ వ్యవసాయ అనుబంధ శాఖలు, ఇంజనీరింగ్, వైద్య ఆరోగ్య విద్య తదితర శాఖలకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ డివిజన్ ,మండల స్థాయి అధికారులతో సమీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదోని డివిజన్ లో 7482 వరకు పిటిషన్లు రీ సర్వే పై వచ్చాయని వాటిని ఆయా శాఖల అధికారులు డిసెంబర్ 31 వ తేదీల్లోపు పరిష్కరించాలన్నారు. ఆయా మండలాల తాసిల్దారు గ్రామాల వారీగా షెడ్యూలు రూపొందించుకొని నోటీసులు ఇచ్చి గ్రామాలకు వెళ్లి సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని వచ్చిన అర్జీలలో కొటేషన్లు దగ్గర ఉండే వారితో దరఖాస్తు పెట్టించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అదేవిధంగా మండలాల వారీగా పెండింగ్లో ఉన్న రెవెన్యూ అంశాలపై తాసిల్దారుల నుండి నివేదికలు తెప్పించుకుని వాటిని తదితర పరిష్కరించేలా కలెక్టర్ డిఆర్వోలు పనిచేయాలని అన్నారు.

**గొర్రెల యూనిట్లను లబ్ధిదారులతో ఏర్పాటుకు కృషి..** నేషనల్ లబ్లీ ఓటు మిషన్ పథకం కింద మండలానికి 10 లక్షల రూపాయల విలువ కలిగిన రెండు గొర్రెలు లబ్ధిదారులతో ఏర్పాటు చేయించే విధంగా జరైలు చేపట్టాలని ఎంపీడీవోలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పథకంలో రైతులకు 50% సబ్సిడీతోపాటు, 40% రుణం తీసుకోవచ్చని ,10% మాత్రమే లబ్ధిదారులు చెల్లించాల్సి ఉంటుందని, ఈ విషయాన్ని లబ్ధిదారులకు ఎంపీడీవో లు అవగాహన కల్పించాలని అన్నారు.

**ప్రభుత్వ పథకాలు అందాలంటే ఈ క్రాప్ తప్పనిసరి...** వ్యవసాయానికి సంబంధించి పెండింగ్లో ఉన్న ఈ గ్రూపు బుకింగ్ ఫిబ్రవరి 15వ తేదీ నాటికి పూర్తి చేసి, వ్యవసాయదారులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే ఈ క్రప్ తప్పనిసరి అంటూ కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఇందులో ఆదోని దేశంలో సి సి ఆర్ సి కార్లు ఇవ్వడంలో కూడా 81.51 శాతం మాత్రమే సాధించారనీ, 100% సాధించేలా అడుగులు వేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. అలాగే హార్టికల్చర్ ప్లాంటేషన్ సంబంధించి ఫీల్డ్ లెవెల్ లో వెరిఫై చేసి సర్టిఫైడ్ చేయాలని కలెక్టర్ ఎంపీడీవోలకు ఆదేశించారు. అలాగే వివిధ శాఖ అధికారులతో ఆయా శాఖలలో నెలకొన్న సమస్యలను మరియు ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు మరియు వాటి అభివృద్ధి పై జిల్లా కలెక్టర్ సమీక్షలు చర్చించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య ఆదరణ సబ్ కలెక్టర్ మోరియా భరద్వాజ్ డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ జిల్లా స్థాయి డివిజన్ స్థాయి మండల స్థాయి అధికారులతో పాటు వివిధ సంబంధిత శాఖ అధికారులు తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్త చాకలి వెంకటేష్ మృతి

**నివాళులర్పించిన వైసిపి నాయకులు రమాకాంత్ రెడ్డి, జడ్పిటిసి డి.సి అశోక్**

**సోమందేపల్లి నవంబర్ 19 సూర్య న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండల కేంద్రంలోని సాయినగర్ కు చెందిన వైసీపీ కార్యకర్త చాకలి వెంకటేష్,అనారోగ్య





కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకుని వెంకటేష్ కుటుంబానికి ధైర్యం చెబుతూ, ఆర్థిక సాయం చేసి, చాకలి వెంకటేష్ మృదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించిన సోమందేపల్లి మండల వైసీపీ నేత రమాకాంత్ రెడ్డి, సోమందేపల్లి మండల జడ్పిటిసి డి.సి అశోక్ కుమార్, సోమందేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి భర్త నరసింహమూర్తి,సోమందేపల్లి పట్టణ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, ఎంపీటీసీ సాయిరాం, సోమందేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు గట్ట మంజునాథ్,మండల వైసిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, ట్రాక్టర్ శ్రీరాములు,ఇమామ్ వలి, లాలేపల్లి రవీంద్రారెడ్డి, గుడిపల్లి కళ్యాణ్,కొంతట్టుపల్లి సూర్యప్రతాప్ రెడ్డి,డీలర్ బాబు, గోపాల్ రెడ్డి, మీసేవ మహేష్ రెడ్డి, ఎస్సీ నాగరాజు, దేవాంగం శివప్రసాద్, నక్కలగుట్ట విశ్వనాథ్, ఎస్సీ రమేష్, కలర్ ఫ్యాక్టరీ కృష్ణారెడ్డి, బాబావాలి, మండ్లీ శ్రీరాములు,లక్ష్మీనారాయణ,చాకలి రంగనాథ్ మరియు ఈడిగ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ టాయిలెట్ డే

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 19 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు గ్రామంలో ని మంగళవారం వరల్డ్ టాయిలెట్ డే సందర్భంగా పెనుగంచిప్రోలు మండల




ప్రజాపరిషత్ కార్యాలయం పెనుగంచిప్రోలు లో ఎంపీపీ మార్కాపూడి గాంధీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో మరుగుదొడ్ల ప్రాముఖ్యత గురించి తెలియజేసి పారిశుధ్య కార్మికుల గొప్ప తనాన్ని కొనియడారు గ్రామప్రజలు ఆరోగ్యం మీ చేతుల్లో వున్నది కావున బాగారతబ పని చేసి ప్రజలను అనారోగ్యాలనుండి కాపాడమని తెలియజేయడ మైనది ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ శ్రీను ఈ.ఓ.ఆర్ డీ.కె వి సుబ్బారావు ఆఫీస్ ఎట సిద్ధారెడ్డి ముచ్చింతాల సర్పంచి జక్కులూరి రాంబాబు వివిధ గ్రామాల పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు

**ప్రతి కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేయించుకోండి**

**పామిడి నవంబర్ 19 సూర్య న్యూస్** నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినప్పటి నుండి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఎన్నో ప్రయోజనాలు వస్తాయని పార్టీ కార్యకర్తలు ముద్ర వేసుకున్నారు కనుక నందమూరి తారకరామారావు అడుగుజాడల్లో నడుచుకున్న టువంటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఒక్క కార్యకర్త కోసం నేను ప్రాణం ఉన్నంత వరకు పనిచేస్తానని భరోసా కల్పించేందుకు 100 రూపాయలు సభ్యత్వ నమోదు చేయించుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి ఐదు లక్షల యాక్సిడెంట్ ప్రమాద బీమా ఉంది అందుకోసమే ప్రతి ఒక్కరు సభ్యత్వ నమోదు చేసుకోవాలని ఉద్దేశంతోనే గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం ఇంచార్జ్ ఈశ్వర్ ఆదేశాలు మేరకు తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ శ్యామ్ రావు బి మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో 12 వార్డులో అంగరంగ



వైభవంగా పండుగల సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు అనంతరం కార్యకర్తలతో తెదేపా నాయకులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు మనకోసం ఎన్నో ప్రయోజనాలు చేపట్టి వంద రూపాయలు సభ్యత్వం చేసుకుంటే ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయలు మనిషి చనిపోయిన రోజు మట్టి ఖర్చులకోసం పదివేల రూపాయలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో తెలుగుదేశం కార్యకర్తల కోసం పనిచేస్తున్నాం ఎందుకంటే పార్టీ కోసం కొంతమంది ఈ మధ్యలో కష్టపడిన వారు గమనించకుండా ఉన్న వారు మాత్రం మేము తెలుగుదేశం పార్టీలోనే ఉంటాం అనే విధంగా కార్యకర్తలు తిరుగుతున్నారు అలాంటివారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ బి మురళీకృష్ణ బాబు, కుల్లాయప్ప ,అప్పన్న గారి కుమార్ ,మున్నా ,నల్లబోతుల శ్రీనివాసులు, సుంకప్ప ,నూర్ ,భాస్కర్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి నివాళులు

**జగ్గయ్యపేట నవంబర్19 సూర్యన్యూస్** భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా ప్రియదర్శిని జయంతి సందర్భంగా మంగళవారం ఇందిరా విగ్రహానికి పూలమాలలు వేసి



జగ్గయ్యపేట నియోజక వర్గ కాంగ్రెస్ నాయ కులు ఘనంగా నివాళు లర్పించారు. ఇందిరా గాంధీ అమలు చేసిన గరిబి హటావో, బ్యాం కులు జాతీయకరణ ఇలాంటి అనేక కార్యక్రమాలు అమలు చేసి ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్నారంటూ ఇందిరా గాంధీని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి వీరభద్రరావు ,ఎర్ర కుమారస్వామి ,సన్నే రామారావు ,నలాజాల ధనంజయరావు, అబ్దుల్ అజీజ్ ,సిమ్మసర్తి శ్రీనివాస్, రేపూరి శ్రీనివాస్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణాల సర్వేలు...

# పారదర్శకంగా నిర్వహించాలి

**:డిఈ శేఖర్ బాబు**

**గోపాలపురం నవంబర్ 19 సూర్య న్యూస్:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారామంజూరయ్యే గృహ నిర్మాణాలకు పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆ శాఖ




డీఈ టీ శేఖర్ బాబు తెలిపారు. మంగళవారం శేఖర్ బాబు పాత్రికేయులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో ఇండ్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరి వివరాలనుప్రత్యేక యాప్ తో సర్వే చేసి పంపించేందుకు వీడియో కాన్ఫరెన్స్ లో నిర్వహించారు. గత ప్రభుత్వ ద్వారా మంజూరైన లేఅవుట్ లోని నియోజకవర్గం పరిధిలో 5,865 మంజూరు కాగా సుమారు 3,000 మంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలను పూర్తి చేసుకున్నారని,1,800 మంది లబ్ధిదారులు గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయని, 1,000 మంది లబ్ధిదారులు గృహాలు ప్రారంభించవలసిందని అన్నారు. ఈ సర్వేను ఆయా గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ లు సర్వే నిర్వహిస్తున్నట్లు డి ఈ శేఖర్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్లు, సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## బ్రిడ్జి పరిమాణం పెంచే వరకు

# మా పోరాటం ఆగదు- సిపిఎం

**రాయదుర్గం నవంబర్ 19 సూర్య న్యూస్** బ్రిడ్జి పరిమాణాన్ని పెంచి నిర్మించాలంటూ ఓ ప్రకటనలో సిపిఎం పార్టీమండల కార్యదర్శి ఎన్ లోకేష్ పేర్కొన్నారు. మంగళవారం డీ.హీరేహళ్ మండలంలోని ఈ సందర్భంగా మాట్లాడుతూ, బళ్లారి నుంచి బెంగళూరు వరకు వెళ్లే వాహనాలు మండల కేంద్రం మీదుగా వెళ్ళవలసి వస్తుందని నేషనల్ హైవే కు సంబంధించి, ఇరువైపులా వాహనాలు రాకపోకల కోసం నిర్మాణం చేపడుతున్న బ్రిడ్జి అతి తక్కువ ఎత్తులో నిర్మించడం వల్ల బ్రిడ్జి క్రింద నుంచి మండల కేంద్రంలోకి వాహనాలు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలిపారు, బ్రిడ్జి మండల కేంద్రంలోని ప్రజాభిప్రాయానికి అనుగుణంగా 60 అడుగులకు పెంచి బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టి విధంగా స్థానిక అధికారులు పాలకులు స్పందించి హైవే



అధికారులతో చర్చలు జరిపి ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టి విధంగా చొరవ తీసుకోవాలని తెలిపారు, బ్రిడ్జి నిర్మాణానికి వ్యతిరేకంగా స్థానిక ప్రజలతోపాటు సిపిఎం ఆధ్వర్యంలో బ్రిడ్జి పరిమాణం పెంచే వరకు పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

## ఉలవపాళ్ళ గ్రామం నందు

# పొలం పిలుస్తుంది కార్యక్రమం

**దగదర్తి నవంబర్ 19 సూర్య న్యూస్** మండల పరిధిలో ని ఉలవపాళ్ళ గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించడం జరిగింది. మండల వ్యవసా



య అధికారి రహీమ్ రైతులకు వరి నారుమడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలిపినారు. అనంతరం రైతులు సమస్యల గురించి తెలుసుకోవడం జరిగింది. యురియా అవసరమైన రైతులు రైతు సేవా కేంద్రాల ద్వార ముందస్తుగా అభ్యర్థనలను చేసి పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ నాయకులు, రైతులు, ఏఈఓ చరణ్, వి ఏ ఏ సూర్య పాల్గొన్నారు.

# పర్మిట్ ఆర్డర్ ఎక్కడ...?

**ఫీజులు చెల్లించారా..టిడిఆర్ ఎలా ఇచ్చారు..?**

**విశాఖపట్నం/గోపాలపట్నం నవంబర్19సూర్య న్యూస్** జీవీఎంసీ,శ్రీనివాస్ నగర్ భారత్ గ్యాస్ ఏజెన్సీ ప్రసన్న 90వ వార్డ్ సచివాలయం సంఖ్య 526 గోపాలపట్నం పెట్రోల్ బంక్ నుండి సింహాచలం పెట్రోల్ బంక్ వరకు 100 అడుగుల రోడ్డును విస్తరిస్తూ మాస్టర్ ప్లాన్లో రోడ్డు మల్టీ కమర్షియల్ ఏరియా లో ఉంది అయితే ఇక్కడ జి ప్లస్ టు అనుమతులు మాత్రమే ఉన్నాయి శ్రీనివాస్ నగర్ ప్రధాన రహదారికి ఆనుకొని నిర్మిస్తున్న నిర్మాణంలో పూర్తిగా ప్లాన్కు విరుద్ధంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతుంది సదర్ బిల్డర్



చూపించిన ప్లాన్లో స్టిల్టు జి ప్లస్ టు ప్లస్ టు టిడిఆర్ అని చూపించారు కానీ నిర్మాణం ఫ్రంట్ రోడ్డు వెడ్డింగ్ ఏరియాలో ప్లాన్లు లేని ఫ్రంట్ స్టెర్ కేస్,సబ్ సెల్లార్లు నిర్మాణానికి అనుకూలంగా నిర్మాణం జరుగుతుంది. ప్లాన్లో లేని విధంగా పైగా రోడ్డుకి 15 అడుగుల రోడ్డు వైండింగ్ విడచి పెట్టాలి భావన నిర్మాణం దారుడు తెలివిగా ఈ నిర్మాణానికి గిఫ్ట్ డేట్ చేయకుండా ప్లాన్ లో 15 అడుగులు రోడ్డు వైండింగ్ ఏరియా ఉండునట్లు చూపించారు గిఫ్టుడెడ్ చేస్తే రెండు మీటర్లు నెట్ బ్యాగ్స్ కుదిరితే సరిపోతుంది కానీ 15 అడుగులు వదిలినట్టు చూపించి గిఫ్ట్ చేయవలసిన అవసరం లేకుండా తనకు అనుకూలంగా నిర్మాణాన్ని పూర్తి చేశారు వెనుక భాగంలో 12 అడుగుల రోడ్లు చూపించారు రోడ్డు వైండింగ్ విడిచిపెట్టలేదు టిడిఆర్ మనుగడలో లేకపోయినా టిడిఆర్ ఎలా పొంది ఉన్నారు. షాప్స్ అని ప్లాన్ లో చూపిస్తూ ఫంక్షన్ హాల్స్ నిర్మిస్తున్నారు. మరి దీనికి ఫైర్ సిబ్బంది నుండి అనుమతులు ఉన్నాయా. అధికారులు ఎందుకింత నిర్లక్ష్యంగా ఉన్నారు పర్మిట్ ఆర్డర్ ఆన్లైన్లో ఎందుకు లేదు భారీ కమర్షియల్ నిర్మాణానికి ఫైర్ సిబ్బంది నుండి అనుమతులు ఎందుకు పొందలేదు ప్రాణం నష్టం జరిగితే అధికారులు బాధ్యత వహిస్తారా ఈ నిర్మాణానికి పూర్తిగా ఫీజులు చెల్లించలేదని అభియోగాలు ఉన్నాయి. అధికారుల సహకారంతో నీ నిర్మాణం జరిగిందా. వాటాలు మెండుగా అందాయా టౌన్ ప్లానింగ్ వ్యవస్థ ఎందుకంత నిర్లక్ష్యంగా నిర్మాణాల విషయంలో ఉన్నారు. ప్రభుత్వానికి ఆదాయం భారీగా గండి కొడుతున్న. అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదు జీతభత్యాలను నెలసరి సమయానికి తీసుకుంటున్న వీరు ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే విషయంలో నిబద్ధతతో పనిచేయాలని విషయం ఎందుకు మారుస్తున్నారు ముఖ్యంగా జీవీఎంసీ జోనెట్లో టౌన్ ప్లానింగ్ వ్యవస్థలను నిర్లక్ష్యనీడలో అల్లుకున్నాయి బిల్డర్ తో కుమ్మక్కైపోయి ఇష్టానుసారంగా అప్రోషిస్తున్నారు డాక్యాండ్స్ మార్చడమే కాదు టీడీఆర్లకు సహకరిస్తున్నారు తప్పుడు ఎల్ఆర్సి లను చూపిస్తూ అనుమతులు పొందుతున్నారు దేవస్థానం అటు టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా నిర్మాణాలకు సహకరించి కావాల్సినంత నొక్కేస్తున్నారన్న అభియోగాలు వినిపిస్తున్నాయి. జీవీఎంసీ కమిషనర్ ప్రజలు ఇచ్చే ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అభియోగాలు ఉన్నాయి కూటమి ప్రభుత్వంలో మంచి ప్రభుత్వం అని ఇంటింటా స్టిక్కర్లు పెట్టడం కాదు అధికారులు చేసే అవినీతి రేపు ప్రభుత్వంపై పడే అవకాశం ఉంది గనుక తక్షణమే సంబంధిత శాఖ అధికారులు టౌన్ ప్లానింగ్ వ్యవస్థను గాడిన పెట్టే దిశగా అడుగులు వేసి ఇటువంటి అనాధికారిక నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని సిఫార్సులకు కాకుండా ప్రభుత్వ ఆదాయానికి వానరులు సమకూరేల అధికారులు విధులు నిర్వహించాలని ప్రజలు అధికారులను నాయకులు ప్రశ్నిస్తున్నారు.

సూర్య

బుధవారం 20 నవంబర్, 2024

## తెలుగుదేశం పార్టీతోనే గ్రామీణ

# రహదారులకు మోక్షం

-తెదేపా నాయకులు

**జోరుగా సాగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు**

**హొళగుంద నవంబర్ 19 సూర్య న్యూస్:** తెలుగుదేశం పార్టీతోనే గ్రామీణ అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు రాజా పంపన్న గౌడ్, అబ్దుల్ సుబాన్,అబ్దుల్ రెహమాన్,యూత్ లీడర్ మొయిన్, రైస్ మిల్ మురళీ ధరాచారిలు అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ ఆదేశాలతో స్థానిక ఈ బి సి కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టక రాష్ట్రంలోని గ్రామాలు అభివృద్ధిలో వెనుకబడిపోయాయి అని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో గ్రామాలు అభివృద్ధి బాట పట్టాయి అని అన్నారు. రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ఆలూరు నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి తెదేపా ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ కట్టుబడి ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా యువనాయకులు ముజీబ్,అల్తాఫ్,శాలి మోయిన్, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా లోనే ఆదర్శంగా రుద్రవరం

# ఆదర్శ పాఠశాల

**రుద్రవరం నవంబర్ 19 సూర్య న్యూస్** పీఎం శ్రీ లో భాగంగా రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఆవరణలో వాలి బాల్,కబడ్డీ కోర్ట్ లను డిప్యూటీ ఈ ఈ నాగభూషణం రెడ్డి , ఏఈ శంకరయ్య సందర్శించి కొలతలు చూసి ఫీల్డ్ బాగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల పరిసర ప్రాంతాలు బాగున్నాయని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ సంగేపు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటి వరుకు ఆటలు ఆడటం కోసం కోర్టులు సరిగ్గా లేనందున పిల్లలు సరిగ్గా ఆడుకోలేక పోయారు. ఇప్పుడు ప్రభుత్వము అందించిన సహకారం ద్వారా రెండు కోర్టులు వేశాను. ఇంకా మరి కొన్ని కోర్టులు చేయిస్తాను. దాదాపుగా ఈ ఏడాది 20 మంది ఎస్. జి.ఎఫ్ లో రాష్ట్ర నికి సెలెక్ట్ అయ్యారు అని అన్నారు. రుద్రవరం ఆదర్శ పాఠశాల నే జిల్లాలో ఆదర్శంగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ పాలుగోన్నారు.



# భగవద్గీత మత గ్రంథం కాదు

**మానవులలోని మాలిన్యాన్ని తొలగించే గ్రంథం**

**మృగ తుల్యులు కాకుండా తీర్చిదిద్దే గ్రంథం**

**ఐన్స్టీన్ నుండి అబ్దుల్ కలామ్ వరకు భగవద్గీత నుండి స్ఫూర్తిని పొందినవారే**

**తితిదే డాక్టర్ మల్లు వేంకటరెడ్డి**

**కౌతాళం నవంబర్ 19సూర్య న్యూస్** భగవద్గీత ఒక మత గ్రంథం కాదని, ఈ ప్రపంచంలో ఎందరినో మహనీయులుగా తీర్చిదిద్దిన, దిద్దుతూ ఉన్న భగవానుని దివ్య ప్రబోధం అని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి ఉద్ఘాటించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కౌతాలం మండలం, పొదలకుంట మదిర గ్రామంలోని శ్రీ హనుమంతావధూత ఆశ్రమం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో వారు భగవద్గీతపై ప్రవచించారు. ఆధునిక కాలంలో ఐన్స్టీన్ నుండి అబ్దుల్ కలాం వరకు భగవద్గీత నుండి స్ఫూర్తిని పొందినవారేనని, అనేక మేనేజ్మెంట్ కోర్సులలో శిక్షణ పొందేవారికి అందించే సారాంశం కూడా భగవద్గీతలోనిదేనని అన్నారు. భారతీయ తాత్విక చింతన పట్ల, సంస్కృతి పట్ల అవగాహన లేని కొందరి కారణంగా ధర్మ వ్యాప్తికి, సంస్కృతి వ్యాప్తికి అవరోధం కలుగుతున్నదని అన్నారు. భగవద్గీను మతగ్రంథాలతో పోల్చడం పూర్తిగా అవగాహనా రాహిత్యమేనని అన్నారు. తదనంతరం హిందూ ధర్మ ప్రచారకులు చెన్నూరు ఈశ్వరరెడ్డి శ్రీమద్రామాయణంపై చేసిన ధార్మిక సంగీతోపన్యాసం భక్తులను తన్మయులను చేసినది. ఈ కార్యక్రమానికి వి. పద్మానాభాచారి చక్కటి వాయిద్య సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పి.రంగస్వామి, శ్రీ ఉటకనూరు బరిబసవలింగస్వామి మఠం నిర్వహకులు కె.పంపారెడ్డితాత, గ్రామ భక్త మండలి సభ్యులు బి.మల్లయ్య, కె.రామయ్య, బాలయ్య తాత కె.వెంకప్ప, విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రచార ప్రముక్ సీతారాముడు తోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# మృదేహానికి నివాళులర్పించిన- మెట్టు

**రాయదుర్గం నవంబర్ 19 సూర్య న్యూస్**

మండల పరిధిలోని ఆవులదట్ల గ్రామంలో వైసిపి నాయకులు జనార్ధన్, అమ్మ భీమక్క మృతి, చెందడంతో విషయం తెలుసుకున్న,వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద రెడ్డి, పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి. పార్టీ తరఫున కుటుంబానికి అన్ని విధాలుగా అందంగా ఉంటామని హామీ ఇచ్చారు, కార్యక్రమంలో వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైసిపి కార్యకర్త చాకలి వెంకటేష్ మృతి

**నివాళులర్పించిన వైసిపి నాయకులు రమాకాంత్ రెడ్డి, జడ్పిటిసి డి.సి అశోక్**

**సోమందేపల్లి నవంబర్ 19 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని సాయినగర్ కు చెందిన వైసీపీ కార్యకర్త చాకలి వెంకటేష్,అనారోగ్య కారణంగా మృతి చెందారు. విషయం తెలుసుకుని వెంకటేష్ కుటుంబానికి ధైర్యం చెబుతూ, ఆర్థిక సాయం చేసి, చాకలి వెంకటేష్ మృదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన సోమందేపల్లి మండల వైసీపీ నేత రమాకాంత్ రెడ్డి, సోమందేపల్లి మండల జడ్పిటిసి డి.సి అశోక్ కుమార్, సోమందేపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి భర్త నరసింహమూర్తి,సోమందేపల్లి పట్టణ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, ఎంపీటీసీ సాయిరాం, సోమందేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు గట్ట మంజునాథ్,మండల వైసిపి నాయకులు ఈశ్వర్ రెడ్డి, ట్రాక్టర్ శ్రీరాములు,ఇమామ్ వలి, లాలేపల్లి రవీంద్రారెడ్డి, గుడిపల్లి కళ్యాణ్,కొంతట్టుపల్లి సూర్యప్రతాప్ రెడ్డి,డీలర్ బాబు, గోపాల్ రెడ్డి, మీసేవ మహేష్ రెడ్డి, ఎస్సీ నాగరాజు, దేవాంగం శివప్రసాద్, నక్కలగుట్ట విశ్వనాథ్, ఎస్సీ రమేష్, కలర్ ఫ్యాక్టరీ కృష్ణారెడ్డి, బాబావాలి, మండ్లీ శ్రీరాములు,లక్ష్మీనారాయణ,చాకలి రంగనాథ్ మరియు ఈడిగ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## ధనంబోడును పర్యాటక కేంద్రంగా

# అభివృద్ధి చేయాలి

**పర్యాటక శాఖా మంత్రికి ఎమ్మెల్యే తాతయ్య వినతి**

**జగ్గయ్యపేట నవంబర్19 సూర్యన్యూస్ :** దనంబోర్డు బౌద్ధ స్తూపం అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా చేయాలని మంత్రి కందుల దుర్గేష్ ను జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య)ను కోరారు. మంగళవారం పర్యాటక శాఖా మంత్రి దుర్గేష్ ను ఎమ్మెల్యే తాతయ్య కలిసారు. ఈ సందర్భంగా తాతయ్య మంత్రి వద్ద ఈ విషయాన్ని ప్రస్తావించారు. జగ్గయ్యపేట పట్టణాన్ని పర్యాటక కేంద్రంగా చేయాలని జగ్గయ్యపేట ధనం బోర్డు బౌద్ధ స్తూపం అభివృద్ధి కోసం ధనం బోర్డు మీద చేపట్టవలసిన పనులగురించి మంత్రికి తాతయ్య వివరంగా తెలియజేసారు. బౌద్ధ స్తూపం మరియు అక్కడ మిగిలి ఉన్న శిథిల శిల్పాలు శిలాఫలకాలు వాటి చుట్టూ ప్రహరీ గోడ, గేటు ఏర్పాటు చేయాలి. దాని చుట్టూ ఒక ఉద్యానవనం ఏర్పాటు చేయడం,గౌతమ బుద్ధుని జీవిత చరిత్రతో పాటు జగ్గయ్యపేట ధనం బోర్డు బౌద్ధ స్తూపం విశేషాలతో కూడిన ఫోటో గ్యాలరీ మ్యూజియం ఏర్పాటు,బుద్ధుని జ్ఞానోదయము దారి చూపిన అనాపానసతి ధ్యాన సాధన కొరకు ధ్యాన మందిరం ఏర్పాటు. దేశ విదేశముల నుండి బౌద్ధ స్తూపం చూడడానికి వచ్చే యాత్రికుల, సందర్శకుల విడిది చేయడానికి ఒక రిసార్ట్ హొటల్ ఏర్పాటు చేయాలి. ధనం బోర్డు బౌద్ధ స్తూపం చేరుకోవడానికి జగ్గయ్యపేట నుండి ఒక అప్రోచ్ రోడ్డు వేయాలి. ధనం బోడు స్తూపం ఉన్న కొండకి అనుకొని ఉన్న పెద్ద చెరువులో బోటు షికారు ఏర్పాటు చేయాలి. ఒకప్పుడు చారిత్రాత్మకంగా ఆధ్యాత్మిక ప్రదేశాలుగా వర్ధిల్లిన జగ్గయ్యపేట రామిరెడ్డిపల్లి,గుమ్మడి దుర్రు వగైరా ప్రాంతాలన్నింటినీ ఒక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసినచో ఈ ప్రాంత ప్రజలందరికీ మరియు దేశ విదేశాల నుండి బౌద్ధ స్తూపాలను దర్శించుకోవడానికి వచ్చే యాత్రికులకు స్ఫూర్తినిస్తూ ఈ ప్రాంతం ఒక ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందగలదని భావిస్తూ అందుకు తగు చర్యలు చేపట్టవలసిందిగా తాతయ్య మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో రామారావు, బాలాజీ, సాంబశివరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

**రుద్రవరం నవంబర్ 19 సూర్య న్యూస్** ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ఎంపిడిఓ భాగ్యలక్ష్మి తెలిపారు. మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని చేతి గోర్లను పెరగకుండా కత్తిరించుకోవాలన్నారు. ఇంటి పరిసర ప్రాంతాలలో పారిశుధ్యం లోపించకుండా చూసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్లు వాడటం వల్ల రోగాలను దూరం చేయవచ్చు అన్నారు. కుటుంబ పరిశుభ్రత ఇంటికి వెలుగన్నారు. మరుగుదొడ్లను వాడి రోగాలను తరిమికొడదాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యు ఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం, కార్యదర్శి ప్రభాకర్, ఎంసిఓ సుధాకర్, టిడిపి నాయకులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి, అల్లడి శేఖర్ మండల పరిషత్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇన్స్పైర్ మనక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 19 సూర్య న్యూస్ :** జిల్లాస్థాయి ఇన్స్పైర్ మనక్ 2023 ను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించారు. విద్యార్థుల కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇన్స్పైర్ మనక్ ప్రతి సంవత్సరం ఆన్లైన్ ద్వారా విద్యార్థుల నుండి నమోదునుసేకరించి వారు తెచ్చిన ప్రాజెక్టుల నుండి జిల్లాకు ఎంపికైన వాటికి ఒక్కో విద్యార్థికి పదివేల చొప్పున ఆర్థిక సహకారాన్ని అందిస్తుంది ఆ సహకారంతో విద్యార్థులు ప్రాజెక్ట్ ను తయారు చేసి జిల్లా స్థాయిలో ప్రదర్శిస్తారు. ఈ ప్రదర్శన అన్నపురెడ్డిపల్లి లోని ప్రాథమిక పాఠశాలలో నేడు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రారంభించి మాట్లాడారు గతం కన్నా మెరుగైన ప్రాజెక్టులు ఇక్కడకు విద్యార్థులు తీసుకువచ్చారని వీటి నుండి రాష్ట్రస్థాయికి కేంద్ర స్థాయికి ఎంపిక కావాలని శాస్త్రీయ జ్ఞానాన్ని పెంపొందించుకోవడం ద్వారానే మనం అభివృద్ధి చెందగలుగుతామని ఆయన అన్నారు. డీఈవో వెంకటేశ్వర చారి మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన ప్రాజెక్టుల నుండి ఎనిమిది ప్రాజెక్టులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తామని అక్కడి నుండి కేంద్ర స్థాయికి ఎంపిక అవుతాయని, కేంద్రంలో ఎంపికైన ప్రాజెక్టులకు అభివృద్ధి పరచుకునేందుకు లక్ష రూపాయలను కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సమాజానికి ఉపయోగపడే ఇన్నోవేషన్స్ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎల్ ఎఫ్ పరిశీలకులు సుకృత్, న్యాయ నిర్ణేతలు మాధవి, జగన్మోహన రాజు, ప్రిన్సిపాల్ బురాన్, ఎంఈఓ లు లక్ష్మీ, ఆనంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**విద్యార్థులకు సెమినార్...** 18వ తేదీ నుండి జరుగుతున్న జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా ప్రదర్శనలు తీసుకొచ్చిన విద్యార్థుల కోసం వికసిత భారత్ అనే అంశంపై సదస్సునిర్వహించారు. ఈ సదస్సులో పాల్గొన్నవిద్యార్థుల నుండి ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థాయిలను ఎంపిక చేసి వారికి బహుమతులను పంపిణీ చేశారు ప్రాజెక్టులు తెచ్చిన విద్యార్థులు తమ ప్రాజెక్టుల పై ప్రసంగించారు ఈ సదస్సు ద్వారా ప్రతీ విద్యార్థి కొత్త విషయాన్ని నేర్చుకుంటాడని తద్వారా వారి పాఠశాలలోని ప్రతి విద్యార్థికి ఈ విషయాన్ని చేరవేస్తారని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మానవ మనుగడకు మూలం శాస్త్రీయత అంశంపై అతిథులతో సంతకాల సేకరణ చేశారు సాయంత్రం అధికారులు విద్యార్థులతో క్యాంప్ ఫైర్ ని నిర్వహిస్తున్నామని అన్నారు.

# గంజాయి స్వాధీనం

**శాంతి భద్రతల పై ప్రత్యేక నిఘా**

**అసాంఘిక శక్తుల పై ఎస్ఐ రమేష్ బాబు ఉక్కుపాదం**

**సోమందేపల్లి నవంబర్ 19 సూర్య న్యూస్** మండల కేంద్రమైన సోమందేపల్లి లోని శ్రీ చౌడేశ్వరి(నక్కలగుట్ట) కాలనీ లో ఓ ఇంటి వద్ద గంజాయి ను సోమవారం పోలిసులు స్వాధీనం చేసుకున్నారు. పక్కా సమాచారం మేరకు ఎస్ఐ రమేష్ బాబు తమ సిబ్బందితో వెళ్ళి దాడులు నిర్వహించారు. ఇద్దరిని అదుపులోకి తీసుకొని గంజాయిని కూడా స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ రమేష్ బాబు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని, అలాంటి వారిని ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పిన సోమందేపల్లి ఎస్ ఐ రమేష్ బాబు.



# నేరాలను నియంత్రణ మరియు చేదించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం

**జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో నవంబర్ 19 సూర్య న్యూస్** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఇందులో భాగంగా పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన 43 సీసీ కెమెరాలను అనుసంధానం చేస్తూ ఏర్పాటు చేసిన కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ నేరాలను నియంత్రించడంలో మరియు నేరాలు ఛేదించడంలో సీసీ కెమెరాలు పాత్ర కీలకమని అన్నారు. జిల్లాలో ఇప్పటికే సీసీ కెమెరాలు సహాయంతో చాలా నేరాలను ఛేదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలియ జేసారు. అనంతరం పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్ రికార్డుల ను పరిశీలించి అక్కడ నమోదైన పలు కేసులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వివిధ రకాల సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు అండగా ఉండాలని తెలిపారు. పోలీస్ స్టేష న్ పరిధిలోని రౌడీ షీటర్లు,సమస్యాత్మక వ్యక్తులు మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు మరియు సిబ్బంది సమస్యల గురించి అడిగి తెలుసుకుని వాటి పరిష్కారాన్ని కృషి చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,సీఐ వినయ్ కుమార్,ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్ఐలు సుమన్, రాఘవయ్య,జీవన్ రాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.






## శాంతి భద్రతలకు...
# విఘాతం కలిగిస్తే చర్యలు

: డిఎస్పి రవికుమార్




**రుద్రవరం నవంబర్ 19 సూర్య న్యూస్** ప్రజాల శాంతి భద్రతలకు ఎంతటి వారైనా సరే విఘాతం కలిగిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిఎస్పి రవికుమార్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పలు కేసులకు సంబంధించిన రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పనితీరు, రికార్డ్ నిర్వహణపై సంతృప్తి తెలిపారు. ఎస్సై వరప్రసాద్, ఏ ఎస్ ఐ లు ఉన్నారు.

# ప్రతి ఒక్కరు మరుగుదొడ్లను నిర్మించుకోవాలి

ఈఓఆర్డి శ్రీహరి

**తుగ్గలి నవంబర్ 19 సూర్య న్యూస్** ప్రస్తుత పరిస్థితిలలో ప్రతి ఒక్కరు మరుగుదొడ్లును నిర్మించుకోవాలని మండల ఈఓఆర్డి శ్రీహరి అన్నారు. మంగళవారం మండలం






పరిధిలోని చెన్నంపల్లి, రాతన, తుగ్గలిలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం నిర్వహించడం జరిగింది. అదేవిదంగా క్లిన్ అండ్ గ్రీన్ కార్మికులను సర్పంచ్, సచివాలయం ఉద్యోగులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా శ్రీహరి మాట్లాడుతూ గ్రామాలలో మరుగుదొడ్లు లేని వారు తక్షణమే మరుగుదొడ్లు ను నిర్మించు కోవాలన్నారు. బహుర్భమికి వెళ్లకుండ ఇళ్లలోనే నిర్మించి కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రంగమ్మ, పంచాయతీ కార్యదర్శిలు కార్తీక్ రంగనాథ్, శివ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తే
# కఠిన చర్యలు

- ఆలూరు సీఐ వెంకటా చలపతి

**మట్కా,అక్రమ మద్యం వ్యాపారులపై పకడ్బందీ నిఘా**

**హెళగుంద నవంబర్ 19 సూర్య న్యూస్:** సమాజాన్ని పట్టిపీడిస్తున్న అసాంఘిక కార్యక్రమాలలో భాగంగా మట్కా, అక్రమమద్యం వ్యాపారులపై గత వారం రోజుల నుండి




ఆలూరు నియోజకవర్గంలో జల్లెడపడు తున్నట్లు ఆలూరు సిఐ వెంకటాచలపతి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలూరు సిఐ వెంకటాచలపతి స్తానిక పోలీస్ స్టేషన్ను సందర్శించారు. ఇందులో భాగంగా ఎస్సై బాల నరసింహులు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు డిఎస్పి వెంకటరాముడు ఆలూరు సిఐ వెంకటాచలపతి పర్యవేక్షణలో మట్కా, అక్రమ మద్యం వ్యాపారం నిర్వహిస్తున్న కొందరిపై కేసులు బనాయించామని వారిని సీఐ సమక్షంలో హాజరు పరిచి వారిపై కేసులు బనాయించడంతోపాటు వారికి అవగాహన కల్పిస్తూ చట్ట వ్యతిరేక చర్యలను నిర్వహించరాదని సూచించడం జరిగిందన్నారు. అలాగే చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న వారు సరైన మార్గంలో నడవాలని ఇందుకోసం తాము ఇప్పటికే యువత పెడ దారిన పడకుండా ఉండేందుకై చర్యలు చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

**ఆలూరు సీఐ ,హెళగుంద ఎస్సైలకు సన్మానం..** హెలగుంద పోలీస్ స్టేషన్ ను సాధారణ పర్యవేక్షణలో భాగంగా సందర్శించడానికి వచ్చిన ఆలూరు సిఐ.వెంకటాచలపతి , స్తానిక ఎస్ఐ బాల నరసింహులు, ట్రైనీ ఎస్ ఐ ఎస్ మహబూబ్ భాషలను మండల కేంద్రంలోని స్థానిక మండల రైతు సంఘం నాయకులు సింధువాలం కృష్ణయ్య, బండ్రాలు వెంకటేష్ లో శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం మండలంలో అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వారు పోలీసు అధికారులకు సూచించారు.

# ఆయాలు నైట్ వాచ్మెన్ల జీతాలు మంజూరు చేయాలి

**ప్రొద్దుటూరు నవంబర్ 19 సూర్య న్యూస్** మండల పరిషత్ ప్రాథమిక ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేసే ఆయాలకు నాలుగు నెలలు దాటిన ఇంతవరకు జీతాలు



రాలేదు. ఉదయం నుంచి సాయంకాలం వరకు పాఠశాల శుభ్రపరిచి మరుగుదొడ్లు శుభ్రపరచడం వీరి వీధి. నేటి సమాజంలో నిత్యవసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఇందులో పని చేసేవారు ఎక్కువ గా భర్త చనిపోయిన వారు ఉన్నారు. ప్రతి నెల జీతాలు మంజూరు చేయకపోతే వారు ఏం తినాలి అని వాపోతున్నారు. దీనికి తోడు ఉన్నత పాఠశాలలో వాచ్మెన్ లకు కూడా గత నాలుగు నెలలు గడిచిన జీతాలు రాలేదు. తక్షణం ఈ విషయంపై కలెక్టర్ స్పందించి జీతాలు ఇప్పించి వీరిని ఆదుకోవాలని ఎంపీజే ప్రధాన కార్యదర్శి సలీం, జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి,పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ భాష ఒక ప్రకటనలో కోరారు.

## 71వ సహకార వారోత్సవాలలో భాగంగా
# కెజిబివి విద్యార్థినిలకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**హెళగుంద నవంబర్ 19 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక సహకార పరపతి సంఘం కార్యాలయము నందు 71వ సహకార వారోత్సవాలను సహకారం పరపతి



సంఘం అధికారులు సిబ్బంది ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సహకార పరపతి సంఘం కార్యాలయం వద్ద స్థానిక కస్తూరిబా గాంధీ గురుకుల పాఠశాల విద్యార్థినీ లకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఇన్చార్జి ఎం రామరాజు సూపర్వైజర్ అబ్దుల్ స్కోర్ సంఘ సిబ్బంది సీఈవో నీలకంఠ సిబ్బంది బసవ తదితరులు పాల్గొన్నారు

# నిజమైన జర్నలిజానికి నిత్య వెలుగులు

**వైసిపిలో 5ఏళ్ళు జర్నలిజానికి సంకెళ్ళు...స్వచ్ఛాంధ్రప్రదేశ్ దిశగా బాబు అడుగులు**

**ఇటు జగన్, అంటు కేసిఆర్ పాలనలో విలేకరులకు చీకటి రోజులు...పవన్ కళ్యాణ్ కు పాత్రికేయుల బాధలు తెలుసు**

**ప్రతి పాత్రికేయునికి దేశం ప్రభుత్వంలో ప్రాదాన్యత..జాప్ 32వ ఆవిర్భావ దినోత్సవంలో వక్తలు**

**విజయవాడ నవంబర్ 19సూర్య న్యూస్ :** సమాజ మనుగడకు, శ్రేయస్సుకు నిత్యకృత్యంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎల్లపుడూ నిత్య వెలుగులు ఉంటాయని బిజెపి







నేత, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్ అన్నారు. మంగళవారం విజయవాడ లోని స్థానిక జాప్ (జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్) 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షుడు ఉప్పల్ లక్ష్మణ్ కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంబించారు. అనంతరం జరిగిన సమావేశానికి రాష్ట అద్యక్షుడు రవితేజ అద్యక్షత వహ వహించారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ గత 5ఏళ్ళ పాలనలో జర్నలిజానికి సంకెళ్ళు పడ్డాయయన్నారు. జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. వైకాపా ప్రభుత్వంలో జర్నలిస్టులు పూర్తి స్వేచ్ఛను కోల్పోయారన్నారు. ప్రస్తుతం అబివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు పెద్దపీట వేస్తుందన్నారు. వికసిత భారత్ లక్ష్యంగా మోడి పనిచేస్తున్నారని, భవిష్యత్ తరాల బాగుకోసం చంద్రబాబు స్వచ్చాంద్రప్రదేశ్ వైపు అడుగులు వేస్తున్నారన్నారు. జనసేన అధికార ప్రతినిధి రజిని మాట్లాడుతూ సమాజ స్పృహ కలిగిన వ్యక్తులు జర్నలిస్టులు అన్నారు. జర్నలిస్టుల ప్రతిభ పాట వాలతోనే సైకో ప్రభుత్వానికి చరమగీతం పాడగలిగారన్నారు. సమాజానికి జర్నలిస్టులే మొదటి గురువు అన్నారు. జర్నలిస్టుల ప్రతి బాధ తనకు తెలుసునని జర్నలిస్టుల బాగోగుల కోసం తాను పోరాటాలకు సిద్ధంగా ఉన్నన్నారు. "పిల్లలు తమ తండ్రి జర్నలిస్టు అని గొప్పగా చెప్పుకోవాలన్నారు." స్వాతంత్ర్య సమరయోధులు ఎంత గొప్ప వారో పాత్రికేయులు అంత గొప్పవారన్నారు. కూటమి ప్రభుత్వంగా తాను జర్నలిస్టులకు చేయాల్సిన కార్యక్రమాలన్నిటిని ఉపముఖ్యమంత్రి పవన్ తో చర్చించి సమస్యల సాధనకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ప్రభుత్వం జర్నలిస్టుల కుటుంబాలకు భరోసా ఇచ్చేలా తాను ముందుండి పోరాడుతానన్నారు. జర్నలిస్టుల బాధలు పవన్ కళ్యాణ్ కు తెలుసునని, "గంగతో రాంబాబు" పాత్రతో పాత్రికేయుల బాధలు అన్నిటిని స్వయంగా అనుభవించాడన్నారు. అందుకే జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేసినందుకు ఆయన ప్రభుత్వంతో సమాలోచనలు చేస్తున్నారన్నారు. టిడిపి మేనిఫెస్టో కమిటీ సభ్యులు, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ పట్టాభి మాట్లాడుతూ తమ మేనిఫెస్టోలో జర్నలిస్టుల కోసం పొందుపరచిన అనేక అంశాల సాధనకు తాను కృషి చేస్తానన్నారు. రంగులు మార్చి, భజన చేసే జర్నలిస్టులకు ప్రభుత్వం, ప్రభుత్వ అధినేతల దూరంగా ఉంటారన్నారు. రాష్ట్రంలో ప్రతి పౌరునికి భరోసగా కొత్త బీమా పథకాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని ఆ పథకంలో జర్నలిస్టులకు అత్యధిక ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. జర్నలిస్టు అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జాతీయ మాజీ కౌన్సిల్ సభ్యులు, జాప్ వ్యవస్థాపకులు ఉప్పల్ లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని రకాల భరోసాను ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు . ప్రభుత్వం జిల్లాల్లో వేసే కమిటీల్లో జర్నలిస్టులకు సభ్యత్వం కల్పించాలని కోరారు. అలాగే జర్నలిస్టులకు ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇవ్వాలని, కరోనాలో మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వం ఆదుకుని ఆర్థిక సహాయం అందించే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర అధ్యక్షులు రవితేజ మాట్లాడుతూ జర్నలిస్టు జాబుకు గ్యారెంటీ, వారంటీ లేవన్నారు. జగన్ ప్రభుత్వంలో ఎంతోమంది సీనియర్ పాత్రికేయులు తమ వృత్తిని మానుకునే దిశగా పయనం కట్టారన్నారు. అయితే కూటమి ప్రభుత్వం రావడంతో మరోసారి జర్నలిస్టుల్లో కొత్త ఆశలు చిగురించాయి అన్నారు. ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ మంజూరు తో పాటు అన్ని ప్రభుత్వ పథకాలను అందించే చొరవ తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రత్యేక చట్టాలను అమలు చేస్తూ, జర్నలిస్టులను ఆదుకునేందుకు ప్రత్యేక సంక్షేమ నిధిని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. కూటమి ప్రభుత్వం జర్నలిస్టు సంక్షేమానికి పెద్దపీట వేయాలని కోరారు. తెలంగాణ అధ్యక్షుడు రమణరావు మాట్లాడుతూ 32 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర జర్నలిస్ట్ అసోసియేషన్ కే ఉందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అత్యున్నత స్థితిలో జాప్ ఉందన్నారు. ఉప్పల్ లక్ష్మణ్ సారధ్యంలో జాప్ ఓ కెరటంలా, ఉప్పెనల జాతీయస్థాయిలో దూసుకుపోతుందన్నారు. తెలంగాణలో గత కేసిఆర్ ప్రభుత్వంలో విలేకరుల జీవితాల్లో అటు చీకట్లో కమ్ముకుంటే ఇటు గత జగన్ ప్రభుత్వంలో కూడా విలేకరుల పరిస్థితి మరింత దయినీయాంగ మారిపోవడం బాధాకరమన్నారు. అయితే ప్రస్తుత రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వాల్లో జర్నలిస్టులకు పెద్దపీట వేస్తుంటాడు ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయవాడ సత్యనారాయణ విశాఖపట్నం సత్యనారాయణ, చిత్తూరు లక్ష్మీపతి కోశాధికారి శివ, అట్రాసిటీ కమిటి అధ్యక్షులు ఎల్లారెడ్డి, జాప్ మహిళా నాయకురాలు లలిత, కర్నూలు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాజా నరేష్ యాదవ్ సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ పేరు చెప్పుకొని అవినీతి చేసే నాయకులకు
# అడ్డుకట్ట వేస్తారా చూస్తారా..?

**పామిడి నవంబర్ 19 సూర్య న్యూస్** పట్టణంలో కొంతమంది తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ పేరు చెప్పుకొని భూ బకాసుల్ల భూకబ్జాలు చేసి మేమే నాయకులుఅని చెప్పుకుంటున్న




వారిపై చర్యలు తీసుకుంటారా చోద్యం చూస్తారని పట్టణ ప్రజల ఆరోపిస్తున్నారు వివరాల్లోకి వెళితే తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు ఉన్నాము గొప్పలు చెబుతారు గాని వారు చేసిన అవినీతి మాత్రం ఎక్కడా చెప్పుకోకుండా గుట్టుగా డబ్బు సంపాదన ధ్యేయంగా పనిచేస్తున్న ప్యాకేజీ నాయకులు ఎంత మంది ఉన్నారో పామిడి పట్టణ ప్రజలకు తెలుసు గుంతకల్లు నియోజకవర్గం గుమ్మలూరు జయరాం ఎమ్మెల్యే అయిన తర్వాత కొంతమంది నాయకులకు అడ్డుకట్ట వేశారు ఇలాంటి ఎమ్మెల్యే ఉన్నంతవరకు మధ్యతరగతి కుటుంబాలకు మంచి జరగటం ఖాయం ఏది ఏమైనా పామిడి పట్టణంలో ఒక ప్యాకేజీ నాయకుడు ఏకంగా అర్థం టీ గ్లాస్ తో పామిడి పట్టణాన్ని నేనే నాయకుడని చలామనవుతున్నారు. ఇలాంటి నాయకులపై చర్యలు తీసుకోకుండా ఉంటే అటు పార్టీకి ఇటు నాయకులకు కార్యకర్తలకు చెడ్డ పేరు తెచ్చే విధంగా ఉంది ఎందుకంటే నాకు అన్ని పదవులు ఉన్నాయి మరల నాకు పదవులు రావాలంటే మీరందరూ సహకారం కావాలని చెప్పడం చాలా విడ్డూరంగా ఉందని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పామిడి పట్టణంలో ప్యాకేజీ నాయకుడు చరిత్ర గతంలో పనిచేసిన పార్టీ నాయకులు వందల కతలు చెబుతున్న ఆ నాయకుడిని పట్టించుకునే నాధుడు లేకుండా పోయారు గతంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్ కి మాయమాటలు చెప్పి పదవులు తెచ్చుకుని జితేంద్ర గౌడ్ కు మరియు పార్టీకి వెన్నుపోటు పొడిచి సొంత ప్రయోజనాల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి తో చేతులు కలిపి వారి పనులు చేసుకుని ఇప్పుడు మాత్రం నేను పార్టీ కోసం పని చేస్తానని చాలా విడ్డూరంగా ఉందని కార్యకర్తలు గుసగుసలాడుతున్నారు ఇప్పటికైనా ప్యాకేజీ నాయకులపై చర్యలు తీసుకొని మంచివారికి పెత్తనాలు కడితే పామిడి పట్టణ అభివృద్ధి చెందడం ఖాయమని తెలియజేస్తాం కార్యకర్తలు కోరుతున్నారు.

# రిసెప్షన్ వేడుకలో జబర్దస్తు టీం సభ్యులు

**మంత్రాలయం నవంబర్ 19 సూర్య న్యూస్ :**

మంత్రాలయం గ్రామ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య కూతురు వైష్ణవి ఆంజనేయులు రిసెప్షన్ వేడుకలో జబర్దస్తు టీం సభ్యులు సందడి చేశారు. మంగళవారం స్థానిక టిటిడి కళ్యాణ మండపంలో జరిగిన రిసెప్షన్ కార్యక్రమంలో తమ ఆట పాటలతో జోక్స్ తో రిసెప్షన్ కు వచ్చిన వారితో నవ్వుల వర్షం కురిపించారు. తెల్లబండ్ల భీమయ్య, తెల్లబండ్ల ప్రాణేష్ ఆహ్వానం మేరకు కార్యక్రమానికి వచ్చిన గడ్డం నవీన్ చిట్టిబాబు మోహన్ తదితరులు రాఘవేంద్రస్వామిని దర్శించుకొని మంగళవారం హారతులు స్వీకరించారు. ఈ రిసెప్షన్ వేడుకలో





వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై ప్రదీప్ రెడ్డి , గంగపుత్ర అధ్యక్షులు శాంతయ్య, ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ సరెండర్

**కొడవలూరు ఏకలవ్య పాఠశాలలో సమస్యలపై ప్రభుత్వం సీరియస్**

**ఇప్పటికే పాఠశాలలో పర్యటించిన ఎంపీ వేమిరెడ్డి...పరిస్థితిని కేంద్ర గిరిజన శాఖ మంత్రి జుయల్ ఓరమ్ దృష్టికి తీసుకువెళ్లిన ఎంపీ**

**పాఠశాలలో వసతులపై అలాగే పలువురు ప్రతినిధుల ఆందోళన..అయినా సరిదిద్దుకోని ప్రిన్సిపల్, సోమవారం ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థుల అస్వస్థత**

**విద్యార్థులతో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి...సదరు ప్రిన్సిపల్ ను సరెండర్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు**

**కొడవలూరు నవంబర్ 19 సూర్య న్యూస్ :** కొడవలూరు ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ విష్ణు ప్రతాప్ శుక్లాను సరెండర్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఏకలవ్య పాఠశాలలో సమస్యలు, విద్యార్థుల అస్వస్థత నేపథ్యంలో సదరు ప్రిన్సిపల్‌ను సరెండర్ చేస్తూ మంగళవారం ఆదేశాలిచ్చింది. ఏకలవ్య పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా శ్రీ కాళహస్తి ఏకలవ్య పాఠశాల లెక్చరర్ విష్ణు ప్రియను నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొంది. కొడవలూరు ఏకలవ్య పాఠశాలలో సమస్యలపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు గత ఆగస్టు 28న పరిశీలించారు. మరుగుదొడ్లు పరిశీలించి డోర్లు లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాలలో వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తగినంత మంది సిబ్బంది లేకపోవడంపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి గారు ఆరా తీశారు. ప్రాంగణంలో నిర్మించిన విద్యార్థుల భోజనశాల ప్రారంభానికి నోచుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఈ విషయాలను కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖమంత్రి జుయల్ ఓరమ్ దృష్టికి తెచ్చారు. అనంతరం



నెల్లూరు ఐటీడీఏ అధికారులు కూడా పాఠశాలను పరిశీలించి సమస్యలను త్వరితగిన పరిష్కరించాలని ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. ఇటీవల ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ కూడా పాఠశాలను పరిశీలించి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం సోమవారం రాత్రి పలువురు విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అస్వస్థతకు గురి అయ్యాయి. సమాచారం అందుకున్న కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి గారు హుటాహుటిన పాఠశాలకు చేరుకుని విద్యార్థులను పరామర్శించారు. వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారితో మాట్లాడి సంఘటన వివరాలు ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యంపై పాఠశాల సిబ్బందితో చర్చించారు. అవసరం అయితే విద్యార్థులను ప్రైవేటు ఆసుపత్రికి తరలించాలని ఆదేశించారు. ఘటనపై ప్రిన్సిపల్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గారు.. సదరు ప్రిన్సిపల్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సంఘటనలన్నింటినీ పరిశీలించి ప్రభుత్వం.. చర్యలకు ఉపక్రమించింది. పాఠశాల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న కారణంతో సదరు ప్రిన్సిపల్‌ను సరెండర్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో మంగళవారం స్థానిక నాయకులు, వి పి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అస్వస్థతకు గురైన విద్యార్థులకు సపర్యలు చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. శుద్ధ జలాన్ని విద్యార్థులకు అందేలా ఏర్పాట్లు చేశారు.

సూర్య
బుధవారం 20 నవంబర్, 2024

## అసెంబ్లీలో ఆలూరు సమస్యలపై గల మెత్తిన
# పత్తిపాటి ఎమ్మెల్యే రామాంజనేయులు

**కర్నూలు బ్యూరో నవంబర్ 19 సూర్య న్యూస్:** రాష్ట్రంలో కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం అన్ని విధాలుగా వెనుకబడి ఉందని ఆ నియోజకవర్గాన్ని ఇప్పటికైనా



ప్రభుత్వం అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక నిధులను కేటాయించాలని ఆలూరు వాసి పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు అసెంబ్లీలో గళమెత్తారు. ఈ సందర్భంగా అసెంబ్లీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్టీ గురుకుల పాఠశాల అరికెర గురుకుల కళాశాలను తరలించాలని అధికారులు చేస్తున్న యత్నాన్ని రద్దు పరచాలని అలాగే విద్యావ్యవస్థలో ఆలూరు వెనుకబడి ఉందని ఆయన అసెంబ్లీలో ఎత్తిచూపి విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో ఆలూరు కు ప్రత్యేక స్థానాన్ని కల్పించాలని అన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గ ప్రజలకు అన్నపూర్ణగా విలసిల్లేందుకు ఉపయోగపడే వేదవతి నగర డోనా ప్రాజెక్టుల నిర్మాణాలను వెంటనే చేపట్టాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ నేపథ్యంలో ఆలూరు నియోజకవర్గ సమస్యలపై నియోజకవర్గ సమస్యలపై ఆలూరు ముద్దుబిడ్డ పత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు అసెంబ్లీలో ప్రస్తావించటం పట్ల ఆలూరు నియోజకవర్గ ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచ్ గాదిలింగ కు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం

**వైఎస్ఆర్సిపి ఎంపీపీ పద్మా చంద్రశేఖర్**



**రాయదుర్గం నవంబర్ 19 సూర్య న్యూస్** బొమ్మనాహాల్ మండలం బొల్లనగుడ్డము గ్రామ సర్పంచ్ గాదిలింగ(37) రెండు నెలల క్రితం బైక్ యాక్సిడెంట్ లో తలకు తగిలి కోమాలోకి వెళ్లిన గాదిలింగను పరామర్శించిన వైయస్సార్సీపి ఎంపీపీ పద్మచంద్రశేఖర్. మెడికల్ ఖర్చులకు 10,000 రూపాయలు ఇస్తూ ,మండల కన్వీనర్ రామాంజనేయులు వైస్ ఎంపీపీ రమేష్ ఎంపీటీసీ రాజేశ్వరి కల్లూహోల్ సర్పంచ్ వీరన్న గౌడు తదితరులు వైఎస్ఆర్సిపి, కార్యకర్తలు త్వరగా కోలుకోవాలని, ఆ దేవుని ప్రార్థిస్తూ వైఎస్ఆర్సిపి పార్టీ తరపున గాదిలింగ కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

## హలో విద్యార్థి చలో విజయనగరం కార్యక్రమాన్ని
# విజయవంతం చేయండి-ఏఐఎస్ఎఫ్

**హొలగుంద నవంబర్ 19 సూర్య న్యూస్:** అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ నుండి 30వ తేదీ వరకు విజయనగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ 49వ



రాష్ట్ర మహాసభలను విజయ వంతం చేయాలని మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ నాయకులు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి సతీష్ కుమార్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటీష్ పాలనపై వీరోచిత పోరాటం సాగించి తన ప్రాణాలను సైతం రుణబ్రాయంగా అర్పించిన భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల వారసత్వాన్ని ఏఐఎస్ఎఫ్ తీసుకుందని అలాంటి ఏఐఎస్ఎఫ్ ఉత్తరప్రదేశ్లోని లక్నో నగరంలో ఆవిర్భవించి స్వాతంత్ర సంగ్రామంలో కీలకపాత్ర పోషించిందని నాటి నుండి నేటి వరకు తమ సమరశీల పోరాటాలతో విద్యార్థి సమస్యలతో పాటు ప్రజా సమస్యలపై నిలువెత్తు నిదర్శంగా పోరాటాలు సాగించిన ఘనత ఏఐఎస్ఎఫ్ దేనిని అన్నారు. అలాంటి ఏఐఎస్ఎఫ్ మహాసభలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరంగ సహాయ కార్యదర్శి రాజేష్ మండల నాయకులు దేవరాజు రవి మల్లి రమేష్ ప్రకాష్ మల్లయ్య రాము విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నరసింహ కుటుంబాన్ని
# ఓదార్చిన ఉరుసు పాటి బ్రహ్మయ్య మాదిగ


**ప్రొద్దుటూరు నవంబర్ 19 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని ఎమ్మార్పీ ఎస్ జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరసింహులు మాదిగ తండ్రి సుబ్బరాయుడు మాదిగ



సోమవారం మరణించారు. గడ్డం నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించడానికి ఈదుముడి జాతీయ రాష్ట్ర నాయకులు ఉరుసు పాటి బ్రహ్మయ్య మాదిగ మంగళవారం ప్రొద్దుటూరుకు నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది. వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కడప జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్ ఎన్ రాజ నాగరాజు మహిళా అధ్యక్షురాలు చెన్నమ్మ మాదిగ నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వర్యులను కలిసిన
# తూర్పు గోదావరి జిల్లా వైఎస్ఆర్సీపీ నాయకులు

**తాళ్ళపూడి నవంబర్ 19 సూర్య న్యూస్ :** తాడేపల్లి లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో మాజీ



మంత్రివర్యులు & వైఎస్ఆర్సీపీ నాయకులు ముద్రగడ పద్మనాభం మరియు యువనాయకులు గిరిబాబు ఆధ్వర్యంలో జగన్మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సీపీ తూర్పు గోదావరి జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ,వైఎస్ఆర్సీపీ పార్టీ తూర్పు గోదావరి జిల్లా ఉపాధ్యక్షులు గొంప్రోతు సురేంద్ర,వైఎస్ఆర్సీపీ పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్యనారాయణ, వైఎస్ఆర్సీపీ కొవ్వూరు నాయకులు చిట్టురి అన్నవరం,వైఎస్ఆర్సీపీ నాయకులు సురేష్, జుట్టా ఏడుకొండలు, పెద్దేవం గ్రామ సర్పంచ్ తిగిరి పల్లి వెంకటరావు ఈ సందర్భంగా తోట రామకృష్ణ జగనన్న తో మాట్లాడుతూ మొన్న కొవ్వూరు లో పార్టీ మారిన పరిణామాలు తెలుపుతూ,ఎంత మంది వెళ్లిన మేము అంత మీ వెంటే ఉంటాం అని,పార్టీ బలోపేతం చేసి,2029 ఎలక్షన్ లో మరల రాష్ట్ర ముఖ్య మంత్రి గా మిమ్మల్ని చెయ్యడానికి కృషి చేస్తాము అని మాట్లాడినట్టు రామకృష్ణ తెలియచేశారు.

# ఇందిరా గాంధీ మరియు ఝాన్సీ రాణి జయంతి వేడుకలు

**తాళ్ళపూడి నవంబర్ 19 సూర్య న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో మంగళవారం ఇందిరా గాంధీ మరియు ఝాన్సీ రాణీల జయంతి నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు ఇందిర, ఝాన్సీల చిత్ర పటాల వద్ద నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు ఇందిరాగాంధీ గురించి వివరిస్తూ ఇందిరాగాంధీ భారత దేశపు మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధాన మంత్రి. ఆమె 1966 నుండి 1977వరకు మూడు పర్యాయాలు, 1980లో 4వ పర్యాయం ప్రధానమంత్రిగా పనిచేసింది. ఇందిరాగాంధీ భారత తొలి ప్రధానమంత్రి జవాహర్ లాల్ నెహ్రూ ఏకైక కుమార్తె. జవహర్ లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉన్నపుడు ప్రధానమంత్రికి కార్యదర్శిగస్ జీతం లేకుండా పనిచేసింది. 1964లో తండ్రి మరణం తర్వాత




రాజ్యసభకు ఎన్నిక అయింది. లాల్ బహదూర్ శాస్త్రి మంత్రి మండలిలో ప్రసారశాఖ మంత్రిగా పనిచేసింది అన్నారు ఝాన్సీ లక్ష్మీ బాయి గురించి వివరిస్తూ ఉత్తర భారతదేశ రాజ్యమైన ఝాన్సీ అనే రాజ్యానికి లక్ష్మి బాయి రాణి. 1857లో ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామం లో ప్రముఖ పాత్ర పోషించింది భారతదేశంలోని బ్రిటిష్ పరిపాలనలో ఝాన్సీకి రాణిగా ప్రసిద్ధికెక్కింది 1857లో భారతదేశ తిరుగుబాటు దార్లలో ముఖ్యమైన వారిలో ఈమె ఒకరు భారతదేశంలోని బ్రిటిష్ పరిపాలనను అడ్డుకున్న వాళ్ళకి ఈమె గుర్తుగా నిలిచారు. భారతదేశం జోన్ ఆఫ్ ఆర్క్ గా ఆమె భారతదేశ చరిత్రలో ఒక గొప్ప వ్యక్తిగా నిలిచిపోయింది అని అన్నారు విద్యార్థులు కూడా భారత స్వాతంత్ర్య సంగ్రామాన్ని తెలుసుకొని దేశ అభివృద్ధి పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు.

## పగిడిరాయి కొత్తూరు లో కుక్కల దాడిలో..
# మృతి చెందిన ఏనుములు,దూడలు

**ఆందోళన లో రైతులు**

**తుగ్గలి నవంబర్ 19 సూర్య న్యూస్** మండల పరిధిలోని పగిడిరాయి కొత్తూరు లో కుక్కల దాడిలో 6 ఏనుములు, 2 దూడలు మృతి చెందినట్లు రైతులు లక్ష్మి కాంత్ రెడ్డి,బురుజుల నాగరాజు, రామాంజనేయులు తమ ఆందోళన వ్యక్తం చేశారు. దింతో భారీగా నష్టం జరిగిందని వారు వాపోయారు. విషయం తెలుసుకున్న పశు వైద్య అధికారి బాలకృష్ణ మంగళవారం పగిడిరాయి గ్రామానికి చేరుకొని మృతి చెందిన ఏనుములును, దూడలను వారు పరిశీలించడం జరిగింది. మృతి చెందిన ఏనుముల కు,దూడలను ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి,కుక్కల బారినుండి కాపాడాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమం లో గోపాల్ మిత్రులు గువ్వల రంగయ్య, శివయ్య రైతులు పాల్గొన్నారు.

## మోడల్ హాస్టల్ వార్డెన్ల కు మినిమం టైం స్కేల్
# అమలు చేయాలి

**- స్టేట్ కేజీబీవి సెక్రటరీ కి వార్డెన్ల విన్నపం**

**కర్నూలు బ్యూరో నవంబర్ 19 సూర్య న్యూస్:** రాష్ట్ర వ్యాప్తంగా మోడల్ హాస్టల్ గర్ల్స్ హాస్టల్ ( కేజీవివి టైప్ - 4) లో ఔట్ సోర్సింగ్ విధానం లో విధులు నిర్వహిస్తున్న వార్డెన్



ల కు మినిమం టైం స్కేల్ వర్తింపజేసి కరోనా కాలం నాటి వేతనాలు మంజూరు చేయాలని కోరుతూ కర్నూలు,నంద్యాల ఉమ్మడి జిల్లాల వార్డె న్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు సుధారాణి,సుమలత కోరారు. సోమవారం విజయవాడ లోని స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ కార్యాలయం లో స్టేట్ కేజీబీవి సెక్రటరీ దేవానంద్ రెడ్డి, ఎఎస్ పీడీ ప్రసన్న కుమార్ ను కలసి విన్నతి పత్రం అందించారు..8 ఏళ్లుగా 24 గంటలు విధులు నిర్వహిస్తున్న వార్డెన్ ల సేవలను ,విద్యార్హతలను పరిగణనలోకి తీసుకొని కాంట్రాక్టు విధానం లోకి మార్పు చేయాలన్నారు. అలాగే నూతనంగా నియామకం అయిన ట్యూటర్లకు సాయంత్రం 5 నుంచి ఉదయం 9 వరకు జాబ్ చార్ట్ ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకకెళ్తమని వారు హామీ ఇచ్చినట్లు తెలిపారు. వారి వెంట వార్డెన్లు రమదేవి ,వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

## హైందవ శంఖారావం
# విజయవంతం చేయండి

**గోరంట్ల నవంబర్ 19 సూర్య న్యూస్** గోరంట్ల పంచాయతీ పరిధిలో ఉన్న గుమ్మయ్య గారి పల్లిలో వెలసి ఉన్న శ్రీ మారెమ్మ దేవాలయంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ డాక్టర్ దేవి రాజ



స్వామి ఆధ్వర్యంలో విశ్వ హిందూ పరిషత్ గుమ్మయ్య గారి పల్లి గ్రామ కమిటీ మండల సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు, అందులో భాగంగా జనవరి 5వ తారీఖున విశ్వహిందూ పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడలో దేవాలయాల ను రక్షించుకుందాం అని హైందవ శంఖారావం బహిరంగ సభ నిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో విజయవాడ తరలిరావాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో శ్రీ మారెమ్మ దేవి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ దేవి రాజ్ స్వామి, ఆలయ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ వేదవ్యాస్,సోమలపల్లి హరినాథ్ రెడ్డి, లక్ష్మీనారాయణ, రమేష్ గుప్తా, విశ్వ హిందూ పరిషత్ కమిటీ మండల కమిటీ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యథమైన మధ్యాహ్న భోజనం
# పంపిణీ చేయాలి : PDSU

**ఆదోని నవంబర్ 19 సూర్య న్యూస్** పి డి ఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆదోని లో ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా






అధ్యక్షులు బి.అఖండ,జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులు తినే మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేదన్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు సన్ని బియ్యం పంపిణీ చేస్తాం అని చెప్పి నాన్యాథ లేని బియ్యని పంపిణీ చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థులు తినే భోజనంలో నాణ్యతలేని కారణంగా విద్యార్థులు తినడానికి ఇష్టపడకుండా ఇళ్ల దగ్గర నుంచి క్యారేజీలు తీసుకొస్తున్నారు. కానీ ప్రతి స్కూల్ యాజమాన్యం మాత్రం స్కూలులో ఎంతమంది ఉంటే అంతమందికి అటెండెన్స్ వేసి బిల్స్ పెట్టుకొని కాసులను సొమ్ము చేసుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తానని చెప్పి అమలు చేయలేని దుస్థితి ఈ ప్రభుత్వానికి ఉందన్నారు. విద్యార్థులకు నాణ్యత మైన భోజనం అమలు చేయలేని ఎడల ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా ఆందోళన ధర్నా కార్యక్రమాలకు పూనుకుంటామని ఈ కూటమి ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో రసూల్, మల్లి,ఉల్లేష్,ఉమేష్ పాల్గొన్నారు.

## డిసెంబర్ 10న చలో విజయవాడ ను
# విజయవంతం చేయండి

**జిల్లా సిపియస్ ఎంప్లాయిస్ సంఘ అధ్యక్షులు జోడాల వెంకట్**

**తాళ్ళపూడి నవంబర్ 19 సూర్య న్యూస్ :** డిసెంబర్ 10 వ తేదీన జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని తూర్పు గోదావరి జిల్లా సి.పి.యస్ ఎంప్లాయిస్




అసోసియేషన్ అధ్యక్షులు జోడాల వెంకట్ పిలుపును ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ఉద్యోగి తన పదవీ విరమణ అనంతరం పెన్షన్ లేని బ్రతుకు దుర్భరం అని పాత పెన్షన్ అమలు చేయాలని కోరారు 2004 సెప్టెంబర్ 1 వ తేదీ నుండి ఉద్యోగుల జీవితాలలో చీకటిని నింపిన సి.పి.యస్ విధానం రద్దు చేస్తేనే ఉద్యోగికి భరోసా మరియు ధైర్యం ఉంటుంది అని వాపోయారు వేగేశ్వర పురం ప్రభుత్వ పాఠశాల, మరియు తాళ్లపూడి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పోస్టర్ ఆవిష్కరణ జరిగినది వేగేశ్వర పురం నుండి సంధ్య మాట్లాడుతూ డిసెంబర్ 10 వ తేదీ న విజయవాడ లో అందరూ పాల్గొనాలని కోరారు స్కూల్ నుండి దుర్గా భవాని, సుజాత, పృథ్వి తదితరులు పాల్గొన్నారు. తాళ్లపూడి స్కూల్ నుండి పద్మావతి, రాజకుమారి ఇద్దరు మాట్లాడుతూ సి.పి.యస్ రద్దు కై అందరూ పోరాటం చేద్దాం అని నినాదాలు చేసారు ఈ కార్యక్రమం లో ప్రవీణ్, మణికుమారి , తదితరులు పాల్గొన్నారు.

# కనిగిరి రిజర్వాయర్‌ను కాపాడుకుందాం

**- ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి**

**నెల్లూరు/ కోవూరు నవంబర్ 19 సూర్య న్యూస్** కనిగిరి రిజర్వాయర్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు నియోజకవర్గంలో నీటి పారుదలలో తలెత్తుతున్న ఇబ్బందులను, కనిగిరి రిజర్వాయర్ ప్రస్తుత పరిస్థితిని అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లారు. మంగళవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఎమ్మెల్యే ఈ అంశాలను ప్రస్తావించారు. దేశానికి అన్నం పెట్టిన చరిత్ర ఆంధ్రప్రదేశ్ సొంతమన్నారు. వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో పంటలు లాభసాటిగా పండటం కోసం రైతు సంక్షేమం కోసం ఇరిగేషన్ ప్రాజెక్టులు పెద్దస్థాయిలో నిర్మాణం చేసిన ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఆధునిక నీటి విధానాలు తీసుకువచ్చి ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో కొత్త సాంకేతిక విధానాలు ఏర్పాటు చేసి రైతులను ఆదుకుంటున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పోలవరం, పట్టిసీమ లాంటి ప్రాజెక్టులు పూర్తిగా రైతులకు అందుబాటులో వస్తే రాష్ట్రంలో రైతులు బంగారం పండిస్తారని అన్నారు.



ప్రత్యేకంగా నెల్లూరు జిల్లాలోని కోవూరు నియోజకవర్గం పూర్తిగా డెల్టా ప్రాంతమని, వ్యవసాయం మీద ఆధారపడి ప్రజలు జీవిస్తుంటారన్నారు. సర్ ఆర్థర్ కాటన్ కట్టిన కనిగిరి రిజర్వాయర్ తర్వాత నెల్లూరు రైతులను ఆదుకునేందుకు తెలుగుదేశం ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన తెలుగు గంగ, సోమశిల ప్రాజెక్టులు మాత్రమే నేటికీ రైతులకు అండగా ఉన్నాయని గుర్తు చేశారు. పెన్నా డెల్టా ప్రాజెక్ట్ కింద కోవూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఈస్ట్రన్ ఛానల్, సదరన్ చానల్, జోహార్ సాహెబ్ చానల్, పైడేరు, మలిదేవి లాంటి డ్రెయిన్స్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. కాలువ చివరి ఆయకట్టుకు నీరు వెళ్లి రైతులకు పంట చేతికి అందేవరకు రైతన్నలు నానా అవస్థలు పడుతున్నారని, కొన్ని చోట్ల కాలువల కట్టలు సక్రమంగా లేక కాలువలకు గండ్లు పడడంతో.. చేతికొచ్చిన పంట మునిగిపోవడం వంటి విషాద ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. అలాగే కింది స్థాయి లష్కర్ల వ్యవస్థ లేకపోవడంతో ఎగువ ప్రాంత రైతన్నలకు, దిగువ ప్రాంత రైతన్నలకు మధ్య వివాదాలు దెబ్బతినే అవకాశం ఉందని, తప్పకుండా వీటిని పరిశీలించి పరిష్కరించాలని కోరారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### నూతన గృహప్రవేశానికి హాజరైన...

## ప్రతిపాటి వెంకట కుమారి

**చిలకలూరిపేట నవంబర్ 19సూర్య న్యూస్ :** పట్టణంలోని, టిట్కో గృహాల్లో ఉన్న అపార్ట్మెంట్స్ లో మంగళవారం స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రత్తిపాటి వెంకట కుమారి మాజీ కౌన్సిలర్ నల్లమోతు వెంకాయమ్మ నూతన గృహ ప్రవేశ కార్యక్ర మానికి హాజరయ్యారు. ముందుగా వెంకట కుమారికి నల్లమోతు బుజ్జి మేస్త్రి మాజీ కౌన్సిలర్ నల్లమోతు వెంకాయమ్మ , దంపతులు, కుటుంబ సభ్యులు వెంకట కుమారికి ఆధారంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రతిపాటి వెంకటకుమారి ద్వారా గృహప్రవేశం చేయించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

### ఘనంగా 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



**మంత్రాలయం నవంబర్ 19సూర్య న్యూస్** 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు గ్రంథాలయ అధికారి జె.వసంత లక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ అని వారు అన్నారు. మహిళా సాధికారత గురించి వారు ప్రసంగించారు.క్రమశిక్షణ తో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు అదిరోహించాలని గ్రంథాలయ అధికారి తెలిపారు.

## రామన్నపాలెంలో పొలం పిలుస్తుంది

**కొడవలూరు నవంబర్ 19 సూర్య న్యూస్ :** మండలం లో రామన్నపాలెం ఆలూరుపాడు పంచాయతీలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ ఎస్ లక్ష్మి మాట్లాడుతూ రైతులకు ప్రధాన పొలము లో దుక్కిలో ఎరువులు ఎకరాకు ఒక డి ఎ పి బస్తా ,25 నుంచి 30 కేజీలు యూరియా, 15 నుంచి 20 కేజీలు పొటాషియం వేసుకోవాలని ఆమె సూచించారు. రైతులు వరిలో రక్షక పంటలుగా ఆవాలు బంతి మొక్కలు వేసుకోవాలని తెలిపారు. వాటి యొక్క ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి. వెంకట్రావు ,జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ షేక్ బాషా ,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ కెవి .పృథ్వి, ఆర్ .నిహారిక ,విలేజి వెటర్నరీ అసిస్టెంట్ సుప్రియ .హరినాథ్ పాల్గొన్నారు.




### అన్నదేవరపేట గ్రామంలో టిడిపి పార్టీ

## అత్యధిక సభ్యత్వాలు నమోదు

**తాళ్ళపూడి నవంబర్ 19 సూర్య న్యూస్ :** మండలంలో ఇప్పటికే అత్యధిక సభ్యత్వాలు చేసిన గ్రామంగా అన్నదేవరపేట దూసుకుని పోతుంది పార్టీ బలోపేతమే లక్ష్యంగా



పేదవాడికి 100 రూపాయలకే ఇన్స్యూరెన్స్ ఇవ్వటమే ధ్యేయంగా ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుంది రాబోయే వారం రోజుల్లో ఈ సభ్యత్వ నమోదు 1000 కి చేరుతుందని టీడీపీ యువ గళం భావిస్తుంది నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు , సామాన్య ప్రజానీకం ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సహకరించి విజయవంతం చెయ్యాలని కోరుకుంటున్నాము మరియు జాన్ పేట లో శ్రీమతి కప్పల ధనలక్ష్మి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతుంది తెలుగుదేశం పార్టీ బలోపేతమే లక్ష్యంగా ముప్పిడి వెంకటేశ్వరావు నాయత్వంలో నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గత పది రోజులుగా అన్నదేవరపేట గ్రామంలో సభ్యత్వ నమోదును చేయించటం జరుగుతుంది అని తెలుగుదేశం పార్టీ యువగళం నాయకులు కాకర్ల సత్యంద్ర ప్రసాద్ తెలిపారు.

### ఆకస్మిక తనిఖీ నిర్వహించిన...

## ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు





**చిలమత్తూరు (రూరల్), నవంబర్ 19 సూర్య న్యూస్** మండల కేంద్రంలో ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారులు మంగళవారం ఆకస్మిత తనిఖీలు చేపట్టారు. హెూటల్స్, బేకరీ, చికెన్ సెంటర్స్ లో తనిఖీలు చేపట్టారు. హానికర రంగులు కలిపిన చికెన్ కబాబ్ వల్ల బేకరీలలో నిలువ ఉంచిన కూల్ కేక్ వల్ల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని, హెూటల్స్ లో నిల్వ ఉన్న ఆహార పదార్థాలతోపాటు అపరిశుభ్రంగా ఉన్న ఆహార పదార్థాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఫుడ్ అండ్ సేఫ్టీ అధికారిని తస్లీమాకు సిపియం నాయకులు వినతి పత్రం అందించారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రజల సమస్యలను పరిష్కరిస్తాం-ఎం. పి కేశినేని శివనాథ్

### అధికారుల అందరూ సమిష్టి కృషితో విజయవాడ ను అభివృద్ధి పరుద్దాం : పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి

### వి.ఎం.సిలో పట్టణాభివృద్ధిపై సమీక్షి సమావేశంలో పాల్గొన్న కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ నవంబర్ 19 సూర్య న్యూస్** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రజల సమస్యలను పరిష్కరిస్తానాని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమాండ్ కంట్రోల్ రూమ్ లో పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ ( చిన్ని), పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు సత్యనారాయణ చౌదరి (సుజనా చౌదరి) విజయవాడ నగర అభివృద్ధికై కమిషనర్ ధ్యానచంద్ర, పలు శాఖాధిపతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయవాడ అభివృద్ధి, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పార్లమెంట్లో చర్చించి కేంద్ర ప్రభుత్వాన్ని నుండి నిధులను సమకూర్చే దిశగా ఈ సమావేశం సమీక్షించారు. అందులో భాగంగా రైల్వే అండర్ బ్రిడ్జ్, రైల్వే ఓవర్ బ్రిడ్జ్, బి ఆర్ టి ఎస్ రోడ్ నుండి రైల్వే స్టేషన్ వరకు వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం కొరకు కావాల్సిన ప్రణాళిక, ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు సింగ్ నగర్ ప్రాంతంలో, రాజరాజేశ్వరి పేట నుండి ఎర్రకట్ట మార్గంలో బ్రిడ్జిలు నిర్మించే అంశంపై చర్చించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంటు పరిధిలోని ప్రధాన ప్రాంతాలు, శివారు, కొండ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. కార్పొరేషన్ కు ఆదాయం తెచ్చే విభాగాలన్నీ నిర్ణీత వార్షిక లక్ష్యాన్ని సాధించేందుకు




ప్రయత్నించాలన్నారు. రాబడి పెరిగేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవాడ ను స్మార్ట్ సిటీగా తయారు చేయడానికి ప్రణాళికలను సిద్ధం చేస్తున్నామన్నారు. విజయవాడలను క్రీడలు క్రీడలను ప్రోత్సహించేందుకు స్టేడియంలను అభివృద్ధి పరచడం ఎంతో అవసరం అన్నారు. ఎమ్మెల్యే సుజన చౌదరి మాట్లాడుతూ విజయవాడ నగర అభివృద్ధిపై పూర్తి దృష్టి సారించడంతో పాటు రోడ్లు, రైల్వే బ్రిడ్జిలు,శానిటేషన్, స్మార్ట్ టాయిలెట్లు ,స్టామ్ వాటర్ డ్రైయిన్ల ఏర్పాటు తో పాటు ప్లాంటేషన్, బ్యూటిఫికేషన్ వంటి పలు సుందరీ కరణ కార్యక్రమాలను చేపట్టడానికి ప్రణాళికలను సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలకు మౌలిక వసతులను మరింత మెరుగుపరచాలని అన్నారు. ప్రజల సమస్య తీర్చేందుకు వివిధ శాఖల మధ్యలో సమన్వయం ఎంతో అవసరం అని అన్నారు.ఈ సందర్భంగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ నగర అభివృద్ధికి అధికారులందరూ సమిష్టి కృషితో పని చేస్తున్నారని, నగరంలో నగరపాలక సంస్థ చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలను వివిధ శాఖలు వారందరూ చేపడుతున్నారని, ప్రజలు కూడా ఖాళీ స్థల, ఆస్తి, వివిధ పన్నులు సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్స్) డాక్టర్ డి చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఆర్. శ్రీనాథ్ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ జీవి జీ ఎస్ వి ప్రసాద్, ఇంచార్జ్ చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సురేష్ బాబు, డిప్యూటీ కమిషనర్ (రెవెన్యూ) జి సృజన, సూపరిండెంటింగ్ ఇంజనీర్ పి సత్యకుమారి, జాయింట్ డైరెక్టర్ (అమృత్) డాక్టర్ లత, ఎకౌంట్స్ ఆఫీసర్ బి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జప్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల నాయకులు

**పెద్దకడబూర్ నవంబర్ 19 సూర్య న్యూస్** మండలం లో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 32వ అవర్భవ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చేసిన ముఖ్య అతిథులు టిడిపి రైతు అధికారి నరవారమాకాంత్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేసే ప్రతి జర్నలిస్టులు ఇలాంటి సేవ కార్యక్రమం ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్ మండల నాయకులు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మెడికల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రోగులకు ప్రతి నెలకు గాను 500 మీ అకౌంట్లో జమ అవుతుందన్నారు. రోగులకు సరైన ట్రీట్మెంట్ అందించి ప్రజలందరూ కూడా రోగాలు నుంచి ఎవరు కూడా ఆధారపడద్దని మెడికల్ ఆఫీసర్ తాహిర్ మాట్లాడడం జరిగింది. జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా రోగులందరికీ ఫ్రూట్స్ బ్రెడ్ జాబ్ యూనియన్ పత్రిక విలేకరులు పంపిణీ జరిగింది అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమం ముందు ముందు మరెన్నో జరుపుకోవాలని మెడికల్ ఆఫీసర్ తహేర్ స్పష్టంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు , మీసేవ ఆంజనేయ, భాష అంజి, సుధాకర్, ఆదాము, దేవ సహాయం,బ్రహ్మయ్య . జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ పత్రికేయులు రంగముని, బజారి, రామకృష్ణ, రిషి, శివ, సిసింద్రీ, రాజేష్, ఆశీర్వాదం, గణేష్ ,అరుణ్ కుమార్ ప్రాథమిక వైద్య సిబ్బంది డాక్టర్ తాహీర్, ఎల్లయ్య స్వరూప్ రాజ్ కుమార్,, శీను, %ాఅ% సుశీల ,లక్ష్మమ్మ , కిషోర్, మండల ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



### దుర్గమ్మను దర్శించుకున్న....

## శృంగేరి శారదా పీఠాధిపతి

**విజయవాడ నవంబర్ 19 సూర్య న్యూస్ :** విజయవాడ ఇంద్రకీలాద్రి పై వెంచేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని మంగళవారం శ్రీశ్రీశ్రీ జగద్గురువులు శ్రీ శృంగేరి శారదా పీఠం శంకరాచార్య విధుశేఖర భారతి స్వామీజీ వారు అమ్మవారిని దర్శించుకునేందుకు ఆలయము నకు విచ్చేయగా ఆలయ ఈవో కె ఎస్ రామరావు ఆలయ మర్యా దలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామీజీ వారు అమ్మవారిని, స్వామివారిని దర్శించుకొని, పూజలు నిర్వహించారు. అనం తరం ధర్మపదం వేదిక పై స్వామీజీ వారు ఆసీనులు కాగా ఆలయ వేదపండితులు, విద్యార్థులు స్వామీజీ వారికి వేదస్వస్తి పలికారు. అనంతరం ఆలయ ఈవో గారు మరియు వేదపండితులు స్వామీజీ వారికి పండ్లు, పూలు సమర్పించారు. ఆలయ ఈవో మాట్లాడుతూ స్వామీజీ వారు దేవస్థానం నకు విచ్చేసిన సందర్భంగా సేవ చేసుకొనడం తనకు మరియు అందరికీ చాలా అదృష్టమని, ఆలయం నందు జరుగుచున్న వివిధ అభివృద్ధి పనుల గురించి తెలిపి, ఆలయ చరిత్ర మరియు అమ్మవారి గురించి తెలియజేయు 'అపౌరుషేయం' తదితర పుస్తకములు స్వామివారికి నివేదించారు. అనంతరం స్వామీజీ వారు అందరికీ అనుగ్రహ భాషణం అందజేస్తూ శారద పీఠం నకు మరియు అమ్మవారి ఆలయమునుకు గల సంబంధం ను తెలిపి, ఆలయ ఏడాదికేఏడాదికి అభివృద్ధి చెంది, పలు మార్పులు జరిగాయని, ఆదిశంకరాచార్యుల వారు మన ధర్మం నకు బలమైన పునాది వేశారని తెలిపి, అనంతరం ఆలయ ఈవో తెలిపిన అభివృద్ధి పనుల గురించి, ఇంకనూ చేయాల్సిన పనుల గురించి తెలిపారని, సదరు పనులన్నీ త్వరలో పూర్తి అవ్వాలని ఆశీర్వచనం అందజేశారు.






# మరుగుదొడ్డి ని నిర్మించుకుందాం- ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందాం

### మరుగుదొడ్లను వినియోగించుకునేలా ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలి

### డిసెంబర్ 10 లోగా మంజూరు చేసిన అన్ని వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావాలి : జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా

**కర్నూలు నవంబర్ 19 సూర్య న్యూస్ :** ప్రతి ఒక్క ఇంటికి మరుగుదొడ్డి ని నిర్మించుకుని ఆత్మ



గౌరవాన్ని కాపాడుకుందాం అని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఉదయం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ “ మన మరుగుదొడ్డి - మన గౌరవం “ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన వల్ల పర్యావరణం కోల్పోవడంతోపాటు పరిసరాలు కలుషితమై వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్డి ఉపయోగించుకునే విధంగా ప్రజల్లో మార్పు రావాల్సిన అవసరం ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సర్పంచులు సవాలుగా తీసుకుని గ్రామాల్లో అన్ని ఇళ్లకు మరుగుదొడ్లు నిర్మించుకుని, బహిరంగ మలమూత్ర విసర్జన లేని గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని కలెక్టర్ సూచించారు.. అలాగే మరుగుదొడ్లను వినియోగించుకునే విధంగా, పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచులు, అధికారులకు సూచించారు.ప్రస్తుతం 5284 మరుగుదొడ్ల నిర్మాణానికి మంజూరు ఉత్తర్వులు ఇచ్చామని, వాటిని డిసెంబర్ 10 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.మరో 12,481 మరుగుదొడ్ల



నిర్మాణాలకు త్వరలో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు..వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్ల ను కూడా పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 19 వ తేదీ నుండి మానవ హక్కుల దినోత్సవం గా జరుపుకునే డిసెంబర్ 10వ తారీఖు వరకు అన్ని గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్డి, సామూహిక మరుగుదొడ్ల నిర్వహణ ను పర్యవేక్షణ చేయాలన్నారు..గ్రామ పంచాయతీ,మండల, జిల్లా స్థాయిలో ఉత్తమంగా నిర్వహించే టాయ్లెట్ లకు అవార్డు లను ఇవ్వడం జరుగుతోందన్నారు.ఎంపికైన వారికి సన్మానాలు చేయడం జరుగుతుందని కలెక్టర్ వివరించారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ నవంబర్ 19 నుండి డిసెంబర్ 5 వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచడం, మరమ్మత్తులు చేపట్టడం, మరుగుదొడ్లు ఉపయోగించే విధంగా లబ్ధిదారులను చైతన్య పరచడం జరుగుతోందన్నారు.. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ సంస్థలు, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలో, సామాజిక ఆరోగ్య కేంద్రాలు తదితర సంస్థలలో మరుగుదొడ్లు పని చేసేలా చూడడం జరుగుతుందన్నారు.. డిసెంబర్ 5 నుండి డిసెంబర్ 9 వరకు క్షేత్రస్థాయిలో మిగిలిన లబ్ధిదారులను సర్వే చేసి ఎంపిక చేయడం, మంచినీటి సరఫరా పథకాలకు



సంబంధించిన నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు..డిసెంబర్ 10 న మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా ఉత్తమ మరుగుదొడ్డినిర్వహణ కు ఎంపికైన వారికి పురస్కారాలు అందజేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పసుపుల సర్పంచ్ శీలమ్మ ,తడకనపల్లి సర్పంచ్ షేక్ బీ, పసుపుల గ్రామ పారిశుద్ధ కార్మికులు భాస్కర్, వాణెమ్మ , హేమలత , రాజామణి , భాస్కర్, నాగేశ్వరరావు , ప్రతాప్ లకు శాలువాలు కప్పి సన్మానించారు.అలాగే స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమం క్రింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ నిమిత్తం 15 వేల రూపాయల వ్యయంతో మంజూరు చేసిన మరుగుదొడ్లు నిర్మాణాల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి ,ఆర్ డబ్ల్యు యస్ ఎస్ ఈ నాగేశ్వరరావు, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు , జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్ , దినకర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఏవి రమణయ్య , జిల్లా వ్యవసాయ అధికారి , జిల్లా విద్యాశాఖ అధికారి, డి ఐ పి ఆర్ ఓ , జిల్లా బిసి సంక్షేమ అధికారి , ఎంపిడిఓలు, గ్రామాల సర్పంచులు, మండల కార్యాలయ, పంచాయతీ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
బుధవారం 20 నవంబర్, 2024

### మన సమారాధన మహోత్సవానికి....

## ఆర్డిఓ డాక్టర్ రాణి సుస్మిత కు ఆహ్వానం

**దేవరపల్లి నవంబర్18 సూర్య న్యూస్** కొవ్వూరు రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో దేవరపల్లి మండలం పల్లంట్ల గ్రామం శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు ఆర్డిఓ డాక్టర్ రాణి సుస్మిత ని మర్యాద పూర్వకంగా కలిసి స్వామివారి పట్టు సాలువాను అందించి ఆలయం వద్ద నిర్వహించు కార్తీక వన సమారాధన మహోత్సవానికి ఆహ్వానించినారు మరియు ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు బలుసు సత్యనారాయణ, కొయ్యలమూడి సురేంద్ర, ఈడుపుగంటి శివరాం ప్రసాద్, మొక్కపాటి శ్రీనివాసరావులు అందించినారు ఈ సందర్భంగా రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ ఆలయం వద్ద ఆధ్యాత్మిక కార్యక్రమాల తొ పాటు విద్యార్థులకు యోగ, కూచిపూడి నృత్య ప్రదర్శన, సంగీత కచేరి, క్రీడలు,సంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహిస్తు విద్యార్థుల్లోని సుజనాత్మక వెలికి తీసే ప్రయత్నం నిర్వహిస్తున్నట్టు ఆర్డిఓ డాక్టర్ రాణి సుస్మితకు తెలియజేసినారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు ఆర్డిఓ డాక్టర్ రాణి సుస్మిత అభినందనలు తెలియజేసినారు మరియు కార్యక్రమానికి విధిగా హాజరవుతానని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కరుటూరి పానయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



### పేట పోస్ట్ ఆఫీసులో భారీ ఎత్తున

## ఎకౌంట్లు ఓపెనింగ్

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 19 సూర్యన్యూస్** జగ్గయ్యపేట పట్టణ పోస్ట్ ఆఫీస్ లో గత నాలుగు రోజులుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చే సంక్షేమ పథకాలకు సంబంధించి ఐపీబీపీ అకౌంట్స్ కు ఎన్పీసీఐ లింకు చేయించుకునే కార్యక్రమంలో భాగంగా జగ్గయ్యపేట పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పోస్ట్ ఆఫీస్ లో అకౌంట్లు ఓపెన్ అవుతున్నాయి. ఇప్పటివరకు 6000 పైచిలుకు అకౌంట్లు ఓపెన్ చేయించుకున్నట్లు సమాచారం. అర్ధరాత్రి వరకు పోస్టల్ సిబ్బంది అకౌంట్లు ఓపెనింగ్ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లుగా పోస్టుమాన్ అండ్ ఎంటీఎస్ జగ్గయ్యపేట సర్కిల్ సెక్రటరీ వసంతరావు తెలిపారు. పోస్ట్ ఆఫీస్ సమీపంలో వీధీ లైట్లు ఏర్పాటు చేసిన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రకు ఆఫీస్ సిబ్బంది తరపున ధన్యవాదాలు తెలియజేసారు.



### రాజమండ్రి కేంద్రంగా భారీ స్థాయిలో

## గో మాంసం విక్రయాలు..!

**తాడితోట రెల్లి వీధి వాంబే గృహాలు మధ్య సరఫరా..!**

**రెండు వేల కేజీల గో మాంసము పట్టివేత..!**

**రాజమహేంద్రవరం (సిటీ ) నవంబర్ 19సూర్య న్యూస్** కేంద్రంగా భారీ స్థాయిలో గో మాంసమును గుర్తించి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడం జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అనిమల్ రెస్క్యూ ఆర్గనైజేషన్ ఫౌండర్ సూరాబత్తుల గోపాల్,రాష్ట్రీయ గో రక్షా వాహిని గో సేవ సంఘ్ న్యూ ఢిల్లీ ఆర్గనైజేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రెసిడెంట్, అనిమల్ రెస్క్యూ ఆర్గనైజేషన్ జాయింట్ సెక్రటరీ వైష్ణవ్ దినేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా రెస్క్యూ ఆర్గనైజేషన్ ఫౌండర్ సూరాబత్తుల గోపాల్ మాట్లాడుతూ తాడితోటలో స్థానిక రెల్లి వీధి వాంబే గృహాల పక్కన గోమాంసము సరఫరా జరుగుతుందన్న సమాచారం మేరకు డయల్ 112 నెంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వడం జరిగిందని సంబంధిత ఒకటవ పట్టణ పోలీసుల సమక్షంలో సుమారు 2వేల కేజీల గోమాంసము గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ గోమాంసమును రాజమహేంద్రవరంలో పలు హెూటల్స్ లకు సరఫరా చేయడం జరుగుతుందని, ఇక్కడి నుండే నేరుగా కేరళ, హైదరాబాద్, తదితర ప్రాంతాలకు పంపించడం జరుగుతుందన్నారు. మాంసము నిర్ధారణ కొరకు వెటర్నరీ డాక్టర్ లోకేష్ ఆధ్వర్యంలో పరిశీలించి ధ్రువీకరించడం జరిగిందన్నారు. వెటర్నరీ డాక్టర్ లోకేష్ మాట్లాడుతూ సుమారు రెండువేల కేజీల గో మాంసమును గుర్తించడం జరిగిందన్నారు. మాంసమును కేజీ , రెండు కేజీల ప్యాకింగ్ రూపంలో డీప్ ఫ్రిడ్జ్ లో నిల్వ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఫ్లోరేనిక్స్ ల్యాబ్ కు మాంసము పంపించి పూర్తిస్థాయిలో నిర్ధారిస్తామని పేర్కొన్నారు. మాంసము విక్రేతదారులు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకుని మాంసం విక్రయములు, సరఫరాలు చేయాలని లేని పక్షంలో అటువంటి వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. గో మాంసం చట్టవిరుద్ధ నేరమని దానికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. వ్యాపారస్తుల ప్రతి ఒక్కరు ఆహార భద్రత ఈ రైడ్ లో ఒకటవ పట్టణ సిఐ మురళి కృష్ణ, ఎస్ఐలు కేశవ, ఆదినారాయణ, పోలీసు సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, వెటర్నరీ హాస్పిటల్ సిబ్బంది, గోసంరక్షణ సిబ్బంది సత్య, వడ్డీ విష్ణు ప్రవీణ్, సురేష్, ప్రదీప్, తదితరులు, తదితరులు పాల్గొన్నారు.








## ప్రత్యేక ఆధార్ క్యాంప్ ఏర్పాటు

**చిలమత్తూరు (రూరల్),నవంబర్ 19సూర్య న్యూస్ :** మండలం లోని బైరేకుంట వద్ద గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఆధార్ అప్డేట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది విద్యార్థులు ఆదార్ సమస్య ఉన్నట్లయితే సరిచేసుకొనుటకు అవకాశం ఉన్నది కావున సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రఘునాథ్ రెడ్డి, ఎంఈఓ పద్మప్రియ, కళాశాల ప్రిన్సిపల్ భీముడు నాయక్ మరియు సచివాలయ సిబ్బంది మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ర్యాలీ శివాలయంలో అత్యంత వైభవంగా లక్ష బిల్వ పూజ

**భారీగా తరలివచ్చిన శివ భక్తులు**

**ఆత్రేయపురం నవంబర్19 సూర్య న్యూస్:** త్రినేత్రుడు త్రి గుణాతీతుడు అయిన పరమేశ్వరుడికి ఘనంగా మారేడు పత్రి తో లక్ష బిల్వ పూజ కార్యక్రమం ఆర్యవైశ్యులు ఆధ్వర్యంలో అర్చక స్వాములు అత్యంత వైభవంగా జరిపించారు. ర్యాలీ గ్రామంలో వెలిసిన స్వయంభు ఉమా కమండలేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం లక్ష బిల్వ పూజ కార్యక్రమం అర్చక స్వాములు వేద పండితులు ఘనంగా జరిపించారు. స్వామివారి కార్యక్రమంలో గ్రామస్తులంతా పాల్గొన్నారు. పరమేశ్వరుడికి మారేడు దళాలంటే మహా ఇష్టం. శివరాత్రి నాడు తెలుసో తెలియక ఓ మారేడు దళాన్ని శివలింగం మీదకు విసిరేసినందుకే చాలామంది భక్తులకు ఆ జన్మలో పాపాలన్నీ నశించి ఉత్తర జన్మలన్నీ ఉత్తమోత్తమ జన్మలుగా లభించాయి. మన పురాణాల్లో ఇలా కేవలం మారేడు దళంతో శివలింగానికి అర్పించి ఆ శివుడుని మనసులో పరమ బత్తితో కోరిన కోరిక కోరుకుంటే కచ్చితంగా నెరవేరుతుంది. మారేడు చెట్టు మహాదేవుడి స్వరూపం. ఆ చెట్టును దేవతలంతా స్తుతిస్తూ ఉంటారు. లోకంలో ప్రసిద్ధి చెందిన పుణ్యతీర్థాలు ఎన్ని ఉంటాయో అవన్నీ మారేడు చెట్టు పాదులో ఉంటాయి. అని భక్తుల నమ్మకం, అంతటి పవిత్రమైన పూజా కార్యక్రమంలో ఆ పరవశివుడిని స్మరిస్తూ పాల్గొనడం ఎంతో ఆనందంగా భావిస్తున్నామని భక్తులు వివరించారు.








### వన సమారాధన మహోత్సవానికి పార్లమెంటు సభ్యురాలు

## దగ్గుపాటి పురందేశ్వరి ఆహ్వానం

**దేవరపల్లి నవంబర్ 18సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామం శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి చీఫ్ శ్రీ దగ్గుపాటి పురందేశ్వరి బిజెపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పట్టు శాలువాతో సత్కరించి కార్తీకమాస వనసమరాధన డిసెంబర్ ఒకటో తేదీ నిర్వహించు కార్యక్రమం నికి ఆహ్వానించినారు. మరియు ఆల్ ఇండియా విష్ణు సహస్ర నామ కల్చర్ ఫెడరేషన్ సభ్యులు బలుసు సత్యనారాయణ సరళంగా తాత్పర్యాలతో కూడిన విష్ణు సహస్ర పారాయణం పుస్తకంని ఎంపీ పురంధేశ్వరి చేతుల మీద ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో కొయ్యలమూడి సురేంద్ర, ఈడుపుగంటి శివరాం ప్రసాద్, మొక్కపాటి శ్రీనివాసరావు, కరుటూరి పానయ్య తదితరులు పాల్గొన్నారు.



### రాజనగరం నియోజకవర్గం పుణ్యక్షేత్రాల

## అభివృద్ధికి నిధులివ్వండి

**వైసిపి విధ్వంశ పాలనలో ఆలయాలు నిర్వీర్యం**

**దేవాదాయశాఖ బడ్జెట్ లో ప్రాధాన్యత ఇవ్వండి**

**అసెంబ్లీలో ఎమ్మెల్యే బలరామకృష్ణ**

**తూర్పుగోదావరి/రాజానగరం నవంబర్ 19 సూర్య న్యూస్:** దేవాదాయ శాఖ బడ్జెట్ లో రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి పుణ్యక్షేత్రానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరారు. అసెంబ్లీలో మంగళవారం ఆయన రాజానగరం నియోజకవర్గంలోని పలు ఆల యాల పరిస్థితిని వివరించారు. ఈ క్రమంలో.. అత్యంత ప్రతిష్టాత్మకమైన కోరుకొండ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం గురించి ఎమ్మెల్యే ప్రధానంగా ప్రస్తావించారు. ఇది అత్యంత పురాతనమైన, ప్రసిద్ధి ప్రసిద్ధి చెందిన స్వయంభూ క్షేత్రమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ ఆలయ అభివృద్ధిపై గత ఐదేళ్లుగా వైసిపి ప్రభుత్వం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని స్పష్టం చేశారు. దీని అభివృద్ధికి పూర్తిస్థాయిలో ప్రాధాన్యత ఇచ్చి, బడ్జెట్ లో తగిన నిధులు కేటాయించాలని స్పీకర్ ద్వారా బత్తుల బలరామకృష్ణ దేవాదాయ శాఖ మంత్రిని కోరారు. అలాగే నియోజకవర్గంలో గల మరొక ప్రసిద్ధ ఆలయం గురించి కూడా బత్తుల ప్రస్తావించారు. శ్రీ రంగనాథ స్వామి ఆలయం కూడా అత్యంత పురాతనమైన ఆలయం అని ఆయన అన్నారు. పురాతనమైన ఈ స్వయంభూ దేవాలయాన్ని గత వైసిపి ప్రభుత్వం సాగించిన విధ్వంసంలో భాగంగా పూర్తిగా ధ్వంసం చేశారని ఆయన సభ దృష్టికి తెచ్చారు. ఈ ఆలయాన్ని మళ్లీ పునర్నిర్మించడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయాలని బలరామకృష్ణ విజ్ఞప్తి చేశారు. అలాగే కోరుకొండ సమీపంలోని కనుపూర్ లో వేంచేసియున్న భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి ఆలయం కూడా అత్యంత విశిష్టత గాంచిన ఆలయం అని పేర్కొన్నారు. ఈయాలయానికి కూడా దేవాదాయ శాఖ బడ్జెట్లో తగిన నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా బలరామకృష్ణ శాసనసభ సమావేశాల్లో మంత్రి దృష్టికి తెచ్చారు. తమ నియోజకవర్గంలో విశిష్టమైన ఈ ఆలయాలకు ప్రాధాన్యత ఇచ్చి, వీటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



### రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకువచ్చే విధంగా...

## ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త, కాంగ్రెస్ అభిమాని కృషి చేయాలి

**తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి**

**రాజమహేంద్రవరం (సిటీ )నవంబర్ 19 సూర్య న్యూస్:** వై జంక్షన్ దగ్గర గల ఇందిరాగాంధీ తపోవనం దగ్గర భారత దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి ని పురస్కరించుకొని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి గారి ఆధ్వర్యంలో తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇందిరా గాంధీ గారి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించినారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి గారు మాట్లాడుతూ రాజమహేంద్రవరం వై జంక్షన్ దగ్గర గల ఈ తపోవనం లో శ్రీమతి ఇందిరాగాంధీ కాంస్య విగ్రహాన్ని ప్రముఖ సిద్ధాంతి రామలింగ సిద్ధాంతి గారు ఏర్పాటు చేయగా ఇందిరా గాంధీ తనయుడు భారతదేశం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారు ప్రారంభించారని చెబుతూ, అప్పట్లో ఇందిరా గాంధీ పరిపాలించే రోజులలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఇందిరమ్మ రాజ్యంగా ఉండేదని, విదేశాలతో సంబంధాలు చాలా పటిష్టంగా ఉండేవని, ఇప్పుడు మన రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి బిడ్డ పిసిసి అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని పటిష్ట పరిచి కాంగ్రెస్ శ్రేణులను సంఘటితం చేసి 2029 వ సంవత్సరంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి ఇందిరమ్మ రాజ్యాన్ని తీసుకురావాలని చూస్తున్నారని దానికి రాష్ట్రంలోని మహిళలందరూ కృషి చేయాలని దానికి అనుకూలంగా మనమందరం కలిసి షర్మిల గారి ద్వారా కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రతి కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ అభిమాని రాష్ట్ర ప్రజలకు తెలిపి ప్రజల్లో కాంగ్రెస్ మీద భరోసా ఏర్పడే టట్టు చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ గారు మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా శ్రీమతి ఇందిరా గాంధీ గారు పరిపాలించారని పేదరిక నిర్మూలనకి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి బ్యాంకుల జాతీయకరణం 20 సూత్రాల అమలు హరిత విప్లవం ద్వారా ఆహార నిలువలు పెంచారని ఇందిరా గాంధీ గారి యొక్క స్పూర్తిని మనమందరం తీసుకొని మనమందరం ముందుకు వెళ్లాలని తద్వారా కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావాలని అన్నారు.



## ఇందిరాగాంధీకి నివాళులు

**కొడవలూరు నవంబర్ 19 సూర్య న్యూస్** మాజీ ప్రధానమంత్రి దివాంగత ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కొడవ లూరు గ్రంథాలయం లో విద్యార్థిని విద్యార్థులు ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లర్పించారు. 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు విద్యార్థిని విద్యార్థులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిపుణుల గా కవిత, పుష్పాంజలి టీచర్లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ కె రాజేశ్వరి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



### ప్రత్తిపాటి పుల్లారావు పైన మహిళా అధికారితో

# తప్పుడు కేసులు పెట్టించింది నువ్వుకాదా..?

**మా అమ్మ చావుకి కూడా నువ్వే కారణం..!...తగిన మూల్యం చెల్లించక తప్పదు విడదల రజనీ...రావు సుబ్రహ్మణ్యం,నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు**

**చిలకలూరిపేట నవంబర్ 19సూర్య న్యూస్** నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జి గా బాధ్యతలు తీసుకున్న విడదల రజనీ తప్పుడు కేసులు గురించి మాట్లాడటం హాస్యాస్పదం అని నవతరం పార్టీ జాతీయ అధ్యక్షులు రావు సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం సాయంత్రం నవతరం పార్టీ చిలకలూరిపేట కార్యాలయంలో అయన మీడియాతో మాట్లాడుతూ గతంలో మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పైన మహిళా అధికారిణితో తప్పుడు ఎస్సి కేసు పెట్టించిన విషయం మరచిపోయావా అని ప్రశ్నించారు. శారద హైస్కూల్ ఎస్టీ ప్రధానోపాధ్యాయురాలు లు, ప్రభుత్వ ఆసుపత్రి మహిళా వైద్యురాలు,విద్యా శాఖ ఎస్టీ మండలం అధికారిణి, మండలం ఎంపిడివో ని వేధించిన విడదల రజనీ మాట్లాడటం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది అన్నారు. యడవల్లి రైతులకు, ఇంకా మురికిపూడి, రాజాపేట, బొప్పూడి రైతులకు చేసిన అన్యాయం మరచిపోకు రజని అని అన్నారు. చిరుమామిళ్ల గ్రామం లో ఎస్సి మహిళ అధికారిణి స్వరూపరాణి కి అండగా నిలవాల్సిన నువ్వు ఆమెను బెదిరింపులు గురి చేసిన వైస్సార్సీపీ నేతకు అండగా నిలవడం తప్పు కాదా అని అన్నారు. చిలకలూరిపేటలో నవతరంపార్టీ కార్యాలయంపైన, జెండా పైన, రావు సుబ్రహ్మణ్యం ఇంటిపైన దాడి చేయించిన నేపథ్యంలో మా అమ్మ నీ వల్లే పక్షవాతానికి గురై చనిపోయారు అని ఆమె ఉసురు నీకు తగిలే అడ్రెస్ లేకుండా పోయావని రావు సుబ్రహ్మణ్యం అన్నారు. వైస్సార్సీపీ సోషల్ మీడియా నుండి బూతులు తిడుతుంటే పోలీసులు చూస్తూ కూర్చోవాలా అని అన్నారు. రజని ఆమె మరిది, అనుచరులు పైన డిజిపి కి పిర్యాదు చేస్తామని తెలిపారు. గతంలో ఎస్సి తెలుగుదేశం యువ నేత పిల్లి కోటి,బిసి నేత బాలాజీ సింగ్ ని కొట్టించి లైవ్ వీడియో చూసిన నువ్వు కూడా తప్పుడు కేసుల గురించి మాట్లాడటం మానుకోవాలని విడదలరజని కి రావు సుబ్రహ్మణ్యం హితవు పలికారు.

